WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, అక్టోబర్ 30, 2024 | సంపుటి - 21 | సంచిక 42 | వెల - 7 | పేజీలు - 12
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మైనర్‌పై సామూహిక అత్యాచారం

**సిద్దిపేట, నినాదం:**
సిద్దిపేట జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. హుస్నాబాద్ పట్టణంలో ఇంటి ముందు ఆడుకుంటున్న మైనర్ బాలిక పై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారం చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన గురించి బాలిక సోమవారం రాత్రి తన తల్లికి వివరించింది. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీను తెలిపారు. నిందితులు బాలిక ఉంటున్న కాలనీకి చెందినవారుగా గుర్తించినట్లు చెప్పారు.



## రీల్స్ చేస్తుండగా.. ఒక్కసారిగా దూసుకొచ్చిన రైలు

బాలుడిని ఢీకొట్టిన రైలు.. తీవ్ర గాయాలు

వివరాలు 2లో..

# మూసీ ప్రాంతంలో పాదయాత్ర చేస్తా



## మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు

## మద్యంతో కెటిఆర్ దీపావళి వేడుకలు

- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
- త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
- హైడ్రావల్ల రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
- దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు
- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం

**హైదరాబాద్,అక్టోబర్29(నినాదం):**
దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చుబుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు.

▸▸తరువాయి2లో

## మరో దూల్‌పేటగా జగిత్యాల

# దందాలకు రౌడీల రక్షణ

## చేరదీసిన గూండాలకు కూలీల వేశం

• పోలీసులతో పోషకుల స్నేహం • గంగారెడ్డి హత్యతో వెలుగులోకి నిజాలు





అధికారులకు దొరకకుండా మిల్లునుండి బయటకు పంపిన వాహనం

**ప్రత్యేక ప్రతినిధి**
**జగిత్యాల నుంచి (నినాదం):**
ఓ జిల్లా తల్లిగా మారి ఏకంగా రౌడీలకు జన్మనిస్తుందా ? తమ దందాలకోసం పొలిటీషియన్స్‌ను మాత్రమే వాడుకునే అక్రమార్కులకు పోలీసులతో దోస్తీ సాధ్యపడుతుందా ? రాష్ట్రంలో శాంతిభద్రతలే లేవని అధికార పార్టీకి చెందిన సీనియర్ నేతే ధర్నాకు దిగుతాడా అంటే జగిత్యాల జిల్లా దీనికి అవుననే సమాధానమిస్తోంది. గంజాయి,అక్రమ రేషన్,స్క్రాప్ మొదలగు దందాలలో ఆరితేరిన ఇక్కడి కొందరు జిల్లాను మాఫియాకు కేరాఫ్ గా మార్చారు.వారి దందాలకోసం దుర్మార్గంగా రౌడీలను పెంచి పోషిస్తున్నారు. ఈ క్రమంలో ఎదిగిన రౌడీలు భౌతిక దాడులు,హత్యలకు సైతం వెనుకాడటంలేదు. ఇటీవల జరిగిన స్థానిక ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్య, పై అంశానికి మచ్చుతునకలా నిలిచింది.

### వైట్ కాలర్ వేశం, ముగ్గురితోనే మోసం.. 02

జిల్లా కేంద్రంలో ప్రస్తుతం ఓ వైట్ కాలర్ గా చలామనీ అవుతున్న ఓ పాతనేరస్తుడు పట్టణ శివారులో గల ఓ రైస్ మిల్ మాటున పెద్ద ఎత్తున రేషన్ అక్రమ దందా సాగిస్తున్నాడు.అది సజావుగా సాగేందుకు 50 నుండి 60 మంది రౌడీలను పెంచిపోషిస్తున్నాడు. సదరు రౌడీ బ్యాచ్ కూలీల వేశంలో రాత్రీపగలు తన దందాకు రక్షణగా ఉంటారు.

## డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

### దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

• పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం
• మంత్రిపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



**ఖమ్మం,అక్టోబర్ 29(నినాదం):**
అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు.

02

## పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

కెటిఆర్ వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహణ

నిధుల గోల్‌మాల్‌పై ఎసిబికి మున్సిపల్ శాఖ ఫిర్యాదు



**హైదరాబాద్, నినాదం:**
పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిధుల గోల్‌మాల్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కెటిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో ఫార్ములా వన్ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగాయి. ఇందులో నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. దీంతో దీనిని పూర్తి రద్దు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఫార్ములా ఈ కార్ రేసింగ్ కోసం జరిపిన కేటాయింపులపై ఏసీబీకి మున్సిపల్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని మున్సిపల్ శాఖ కోరింది. కోట్లల్లో నిధులు బదిలీలు జరగడంపై మున్సిపల్ శాఖ విచారణ కోరింది. 02

## బూతుపురాణంలో కెసిర్ కుటుంబం దిట్ట

### తండ్రి బాటలోనే నడుస్తున్న కెటిఆర్

- దీపావళికి పూజలు చేయాలి.. దావత్‌లు చేస్తారా
- మూసీ పునరుద్దరణకు వ్యతిరేకం కాదు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్
- వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- లీగల్ నోటీసులకు సమాధానం ఇచ్చిన బండి సంజయ్



**విశాఖపట్నం,అక్టోబర్ 29(నినాదం):**
కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కెటిఆర్ నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు.

▸▸తరువాయి2లో

## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

**న్యూఢిల్లీ,అక్టోబర్29(నినాదం):**
దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు.

2లో..




## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

### ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం

- దేవుళ్లపై ఒట్టేసి.. మాట తప్పితే రాష్టానికి అరిష్టం
- అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

వివరాలు 2లో..



## రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

### 12మంది మృతి.. 40 మందికి పైగా గాయాలు

**జయపుర, నినాదం:**
రాజస్థాన్ లోని సీకర్ జిల్లాలో మంగళవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 12 మంది మృతి చెందగా, 40 మందికి పైగా గాయపడ్డారు. సాలాసర్ నుంచి వస్తున్న ప్రైవేటు బస్సు లక్షణ్‌గఢ్‌కు దాటిన తర్వాత ఒక కల్వర్ట్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

## రాజాధిరాజ.. రాజ మార్తాండ

- పూర్ణకుంభాలు, పుష్పగుచ్ఛాలు
- కమిషనర్ కు 'భజన'లతో స్వాగతాలు
- ప్రణమిల్లిన ప్రముఖులు
- ఆశ్చర్యపోతున్న ప్రజలు

- మంచిర్యాల ప్రతినిధి, నినాదం:

12లో..



## చీకటి వెలుగుల రంగేళి దివ్యకాంతుల దీపావళి

- రేపా? ఎల్లుండా? అనే అనుమానాలొద్దు
- సందేహాలు నివృత్తి చేసిన వేద పండితులు
- 31న దీపావళి నవంబర్ 1న కేదారేశ్వర వ్రతాలు

04



## జీషన్ సిద్ధిక్‌కి, సల్మాన్ ఖాన్‌కు బెదిరింపు

### ఒకరిని అరెస్టు చేసిన పోలీసులు

**ముంబాయి, నినాదం:**
మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్ హత్య తర్వాత ఆయన కుమారుడు, ఎన్సీపీ (అజిత్ పవార్) నేత జీషన్ సిద్ధిక్‌కి, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. చంపేస్తామంటూ సదరు గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు.

▸▸తరువాయి2లో



## జీషన్ సిద్ధిక్‌కి, సల్మాన్ ఖాన్‌కు బెదిరింపు

ఈ బెదిరింపు కాల్స్ అక్టోబర్ 25వ తేదీన వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ బెదిరింపులపై జీషన్ సిద్ధిక్ కార్యాలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. బెదిరింపులకు పాల్పడిరది నోయిడాకు చెందిన 20 ఏళ్ల వ్యక్తి మహ్మద్ తయ్యబ్‌గా గుర్తించారు. తాజాగా అతడిని అరెస్ట్ చేశారు.

**అక్టోబర్ 17న కూడా బెదిరింపులు..**

ప్రాణాలతో ఉండాలన్నా, బిష్ణోయ్ గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ సల్మాన్ ఖాన్‌ను హెచ్చరించారు. ఈ మేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల వాట్సప్ నంబర్‌కు అక్టోబర్ 17 రాత్రి మెసేజ్ చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ నంబర్ ఎవరిది, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందని కనుక్కొనే పనిలో పడ్డారు. ఈ కేసులో జంషెడ్‌పూర్‌కు 24 ఏళ్ల కూరగాయల అమ్మకందారుడు షేక్ హుస్సేన్ షేక్ మౌసిన్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జీషన్ సిద్ధిక్ అజిత్ పవార్‌కు చెందిన నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీలో ఇటీవలే చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆగస్టులో జీషన్‌ను వెలివేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఆ చర్య తీసుకున్నది. ఇక త్వరలో జరగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాంద్రా ఈస్ట్ నుంచి జీషన్ ఎన్సీపీ టికెట్‌పై పోటీ చేయనున్నారు. 2019 ఎన్నికల్లో ఆ స్థానం నుంచి వరుణ్ సర్దేశాయ్‌పై పోటీ చేసి గెలిచారు. మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాక్రే మేనల్లుడు వరుణ్‌పై ఆయన విజయం సాధించారు.

## డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.



## రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

క్షతగ్రాతులను లక్ష్మణ్ గఢ్‌లోని ఆసుపత్రిలో చేర్చగా పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. సాలాసర్ నుంచి వస్తున్న బస్సు మధ్యాహ్న లక్ష్మణ్‌గఢ్ వద్ద అదుపుతప్పి ఒక కల్వర్ట్‌ను ఢీకొన్నట్టు జిల్లా ఎస్పీ భువన్ భూషణ్ తెలిపారు. 12 మంది ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారని, వారిని లక్ష్మణ్‌గఢ్, సీకర్ ఆసుపత్రుల్లో చేర్చామని చెప్పారు. కాగా, ఏడుగురు ప్రయాణికులు లక్ష్మణ్‌గఢ్‌లో మృతిచెందినట్టు ఎస్‌కే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మొత్తం 27 మంది పేషెంట్లు తమ ఆసుపత్రికి వచ్చారని, ఇద్దరు మార్గమధ్యంలోనే మృతిచెందగా, చికిత్స అందిస్తుండగా మరో ముగ్గురు ప్రాణాలు కోల్పాయారని తెలిపారు. ఏడుగురు పేషెంట్లను తదుపరి చికిత్స కోసం జైపూర్‌కు పంపుతున్నామని, ప్రస్తుతం 22 నుంచి 23 మంది తమ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారని వివరించారు. సీకర్ జిల్లాలో బస్సు ప్రమాద ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు తక్షణ సాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

## ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

నిబంధనలు పాటించకుండా ఎమ్ఏయూడీ నిర్వహణ సంస్థ ఎఫ్‌ఈఓకు రూ. 55కోట్ల చెల్లింపులు జరిగాయి. ఒప్పందంలో పేర్కొన్న అంశాలు పాటించకపోవడంతో ఫార్ములా ఈ రేసింగ్ సెషన్ `10 రద్దు అయ్యింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండానే రూ.55 కోట్లు విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులు జరిగాయి. కాగా.. గత ఏడాది ఫిబ్రవరి`11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా`ఈ కార్ల పోటీ జరిగింది. సీజన్`9 ఫార్ములా`ఈ రేస్ నిర్వహణకు రూ.200 కోట్లు ఖర్చయింది. ఇందులో ఈవెంట్ నిర్వాహక సంస్థలైన గ్రీన్‌కో రూ.150కోట్లు, హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.30 కోట్లు ఖర్చుచేశాయి. రహదారులు, ఇతర మౌలిక వసతులకు హెచ్‌ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి నిర్వహించేందుకు ఫార్ములా`ఈ ఆపరేషన్‌తో ఎంఏయూడీ 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్‌ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్‌ఈవోకు చెల్లించింది. ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండి.. ఖర్చంతా ప్రైవేటు సంస్థలైన గ్రీన్కో, ఫార్ములా`ఈనే భరించాల్సి ఉంది. కానీ.. గత సీజన్‌లో ప్రధాన భాగస్వామిగా ఉన్న గ్రీన్కో సంస్థను తొలగించి దానిస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉండేలా సీనియర్ ఐఏఎస్ ఒకరు సొంత నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అటు ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోకుండా, కనీసం ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లకుండానే ఆ ఉన్నతాధికారి ఈవెంట్ నిర్వహణకు హెచ్‌ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు ముందస్తు చెల్లింపులు చేశారు. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఎఫ్‌ఈవో ప్రకటించింది. అనంతరం 'సెషన్`10' రద్దయింది. ఫిబ్రవరి 10న ఈవెంట్ జరిగి ఉంటే హెచ్‌ఎండీఏపై రూ.200 కోట్ల భారం పడేది. కానీ, ఇంతలో విషయం బయటపడడంతో ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఫార్ములా`ఈ రేసుపై చట్టవిరుద్ధంగా నిర్ణయం తీసుకున్న అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు కూడా జారీ చేశారు. ఇదిలాఉండగా.. ఈ రేసింగ్‌లో నిధుల గోల్‌మాల్ అంశంపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది.

## రీల్స్ చేస్తుండగా.. ఒక్కసారిగా దూసుకొచ్చిన రైలు

**ఢాకా, అక్టోబర్ 29 (నినాదం):**

సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం నేటి యువత పాకులాట రోజురోజుకీ హద్దులు దాటుతుంది. అనేక మంది ప్రమాదకరంగా రీల్స్ చేస్తూ ప్రాణాలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఇలాంటి మరో సంఘటన వెలుగులోకి వచ్చింది. కొందరు అబ్బాయిలు రైలు పట్టాల వద్ద టిక్ టాక్ రీల్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే వెనుక వేగంగా వస్తున్న రన్నింట్ ట్రైన్‌తో వీరు వీడియో చిత్రించాలని అనుకున్నారు. కానీ అంతలో అనుకోని ప్రమాదం చోటు చేసుకుంది. వీరి వెనుక వేగంగా వచ్చిన రైలు వారిలో ఓ బాలుడిని బలంగా ఢీ కొట్టింది. ఇందుకు సంబంధించిన భయానక వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ షాకింగ్ ఘటన పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లోని రంగ్‌పూర్‌లో చోటు చేసుకుంది. బంగ్లాదేశ్‌లోని రంగ్‌పూర్‌లోని షింగిమారి రైల్వే బ్రిడ్జి వద్ద టిక్‌టాక్ వీడియో రికార్డ్ చేసేందుకు కొందరు అబ్బాయిలు చేరుకున్నారు. వారందరి వయసు 16 యేళ్లకు మించదు. అక్కడ పట్టాలపై రైలు రావడాన్ని గమనించి వీడియో చిత్రీకరణ ప్రారంభించారు. ఈ క్రమంలో వారంతా రన్నింగ్ రైలుకు చాలా దగ్గరగా నిలబడి ఉన్నారు. వీడియోలో నలుగురు అబ్బాయిలు కెమెరా ముందు పోజులు ఇవ్వడం కనిపిస్తుంది. ఇంతలో వేగంగా వచ్చిన రైలు ఓ బాలుడిని బలంగాఢీ కొట్టింది. అయితే అదృష్టవశాత్తు తీవ్రంగా గాయపడిన బాలుడు ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. ఈ వీడియోలో సదరు పిల్లల నిర్లక్ష్య ప్రవర్తన స్పష్టంగా కనిపిస్తుంది.

# మూసీ ప్రాంతంలో పాదయాత్ర చేస్తా

మొదటిపేజీ తరువాయి

ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది.

### సినిమాల్లో రాజమౌళి, వర్మ..

ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్న సాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు.



మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

# దందాలకు రౌడీల రక్షణ

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే హత్యలకు సైతం వెనుకాడరని తానే అక్కడక్కడ ప్రస్తావించటం గమనార్హం. కొద్ది రోజుల క్రితం తన మిల్లులో అన్ లోడ్ చేస్తున్న ఓ వాహనాన్ని స్థానికులతోపాటు విలేకరులు అధికారులకు పట్టించే ప్రయత్నం చేయగా, వారిపైనే దాడిచేయించి నిమిషాల్లో సదరు వాహనాన్ని బయటికి పంపించాడు. దాని తాలూకు వివరాలు ఇప్పటివరకు సంబంధిత శాఖ అధికారులుగానీ,పోలీసులుగానీ బయటపెట్టలేదు. అదేవిధంగా మల్యాల మండలం పూడూరు,గొల్లపల్లి మండలం గుంజపడుగుల్లోనూ మరో ఇద్దరు బియ్యం దందా గజదొంగలు వందలమంది రౌడీలను మెయిన్ టేన్ చేస్తున్నట్లుగా అనేక ఆధారాలున్నాయి. ఈ ముగ్గురితరహాలోనే ఇక్కడి మరికొందరు గంజాయి మొదలగు అసాంఘిక కార్యకలాపాలను సాగిస్తూ రౌడీయిజం,గూండాయిజాన్ని పెంచిపోషిస్తున్నారు.

### పోలీసులతో దోస్తానా, మామూళ్ల మస్తానా..

కాగా సదరు ఈ అక్రమార్కులకు స్థానిక కొందరు పోలీసులతోనూ మంచిదోస్తానే ఉందనే ఆరోపణలున్నాయి. ఈ విషయం ఇటీవల జరిగిన కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యతో బయటపడింది. వీరి దందా నిరాటంకంగా సాగేందుకు కావలసిన సమాచారాన్ని పోలీసులే అందిస్తారని,అవసరమైతే కొందరి కాల్ డేటాలు సైతం ఇచ్చినట్లు పలు వాదనలున్నాయి. రెండు రోజుల క్రితం గంగారెడ్డి హత్య నేపథ్యంలో రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు నిర్వహించిన మీడియా సమావేశంలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. హంతకునితో పోలీసులకు సంబంధాలను ఆరాతీయిస్తున్నట్లు చెప్పటం గమనార్హం.

### సిడిఆర్ తీస్తే సరి..

బాధ్యతగల రక్షణ శాఖలో ఉండి ఈ తరహా అక్రమార్కులు,దొంగలతో దోస్తానా సాగించటం శాంతిభద్రతలకు, సమాజానికీ ఏమాత్రం క్షేమం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.వీరి కాల్ డాటాతీసి అక్రమార్కులతో సంబంధమున్న అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సామాజికవాదులు డిమాండ్ చేస్తున్నారు.


# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

మొదటిపేజీ తరువాయి

ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ`విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్న వారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించలేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

**వనపర్తి, నినాదం:**



నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్‌రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు.

ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చారన్నారు. వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డేనన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల బాకీ పడిరదని అన్నారు. పోరాటాలతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు.

# బూతుపురాణంలో కెసిర్ కుటుంబ దిట్ట



మొదటిపేజీ తరువాయి

ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మీ పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు. కానీ కేసీఆర్ కొడుకు బావమరిదికి ఏమైనా అయితే మాత్రం.. డీజీపీతో మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను, బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే మెడలు వంచుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని.. మూసీ పేరుతో పేదలు ఉసురు పోసుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని వెంటాడుతాం.. వేటాడుతామన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న బండి సంజయ్ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజును పరామర్శించారు. ఇటీవల విష్ణుకుమార్ రాజు మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిపై ఎలా ఉంది అని విష్ణు కుమార్ రాజును అడిగి తెలుసుకున్నారు.

### వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు.కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగతంగా ఎవరిపైన విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు.. రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం సహజమన్నారు. ఏడు రోజుల్లో కేటీఆర్ తన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే.. తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేటీఆర్ నోటీసులకు బదులిచ్చా..తిరిగి తాను కూడా నోటీసులిస్తానని బండి సంజయ్ చెప్పారు. బూతులు తిట్టేవాళ్లు నోటీసులివ్వడమేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నా చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరన్నారు. బీజేపీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు ..కానీ పేదల జోలికి వస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వెంటాడుతామని చెప్పారు. బీఆర్ఎస్ ను నామ రూపాల్లేకుండా చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు.

# పేద విద్యార్థులంటే అంత చులకనా..!?

- అస్వస్థతకు గురైతే అస్తమా అనడం అవివేకమే
- కాంగ్రెస్ పాలనలో పేద విద్యార్థులపై చిన్నచూపు
- గడ్డిమందు కొట్టిన చోట విద్యార్థులో పనిచేయించారు...
- మంత్రి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి..
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**పెద్దపల్లి, అక్టోబర్ 29(నినాదం):** పేద విద్యార్థులంటే అంత చులకనా.. విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆస్తమా అని మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలనిమంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే మంథని ఎమ్మెల్యే అహంకార పూరితంగా మాట్లాడుతున్నాడని, ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైతే పూర్తి వివరాలు తెలుసుకోకుండా మాట్లాడిన తీరే ఇందుకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఆయన జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, కస్తూర్బా గురుకుల పాఠశాల ఆవరణలో రెండు మూడు రోజుల క్రిందటే పరిశుభ్రత కోసం గడ్డి మందు కొట్టించారని, అయితే విద్యార్థులకు పనిష్మెంట్ పేరుతో గడ్డి తొలగించే పని అప్పగించడంతో అస్వస్థతకు గురైనట్లు తమకు పూర్తి సమాచారం ఉందని అన్నారు. అయితే విద్యార్థులు అస్వస్థతకు గురైతే పరామర్శించిన మంథని ఎమ్మెల్యే శీతాకాలం కావడంతో చలి ప్రభావంతో విద్యార్థులు అస్వస్థతగా గురయ్యారని, అస్తమా కారణమనే రీతిలో మాట్లాడారని, మంత్రిగా ఆయన మాట్లాడిన తీరు అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. చలికాలంలో ఒక్కరో ఇద్దరో విద్యార్థులకు అస్తమా ఉంటే అస్వస్థతకు గురవుతారే కానీ పదుల సంఖ్యలో ఒకేసారి అస్వస్థతకు ఎలా గురవుతారనే విషయాన్ని ఆలోచన చేయకుండా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని గురుకులాల పనితీరు అధ్వాన్నంగా మారిపోయిందని, అక్కడక్కడా ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయని వాపోయారు. గురుకుల పాఠశాలల చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. అలాగే ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను పనిష్మెంట్ పేరుతో ఇబ్బందికి గురి చేయడం సరికాద న్నారు. ఈ విషయంలో విద్యార్థుల పట్ల చులక నగా మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాప ణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతుల ఆనందమే ప్రభుత్వ ధ్యేయం..

**ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం వడ్ల కటింగ్ ఉండదు..: ఎమ్మెల్యే విజయ రమణ రావు**



**పెద్దపల్లి, అక్టోబర్ 29(నినాదం):** రైతుల ఆనందమే ప్రభుత్వ ధ్యేయమని, ఎమ్మెల్యే గా ఉన్నంత వరకు వడ్ల కటింగ్ ఉండదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. మంగళవారం ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట, దూలికట్ట ,జూలపల్లి మండల కేంద్రంలోని వడ్కాపూర్, కాచాపూర్, కుమ్మరికుంట, కోనారావుపేట గ్రామాలలో సింగల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. అలాగే రైతన్నలకు పంటల పెట్టుబడికి రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. టెక్నికల్ ఇబ్బందుల వల్ల మిగిలిన కొంతమంది రైతులకు త్వరలోనే రుణమాఫీ చేస్తామని అన్నారు. సన్న వడ్లు వేయాలని గత ప్రభుత్వ హాయంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చెప్పి వాటిని కొనుగోలు చేయకుండా మోసం చేశారని ఎమ్మెల్యే విజయ రమణ రావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన మేరకు సన్న వడ్లను కొనుగోలు చేయ డమే కాకుండా వాటికి క్వింటాలుకు రూ.5వందల బోనస్ అందిస్తున్నదని చెప్పారు. రైతు ల ముఖాలలో చిరునవ్వు చూడటమే తన జీవిత లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్, దూలికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి, జూలపల్లి మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, డైరెక్టర్లు, మాజీ జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు లోక జలపతి రెడ్డి, ధరవేణి నర్సింగ్ యాదవ్, కొమ్ము పోచాలు, హర్షణపెల్లి వెంకటేశ్వర్ రావు, పుల్ల రావు, పర్శరాములు, వామన్ రావు, భూమేష్, సత్తన్న, సంతోష్ రావు, సిరికొండ కొమురయ్య, గొట్టేముక్కలు రవీందర్ రెడ్డి, బండి స్వామి మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Muthoot Finance

వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **09.11.2024,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 19.11.2024,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 9-3-139, 1వ అంతస్తు, మెదక్ రోడ్, రైతుబజార్ దగ్గర, సిద్దిపేట, పిన్:502103 (సిద్దిపేట జిల్లా) (3070)**

దుబ్బాక్(TE)(4741)- SRS- 137, MHL- 44, సిద్దిపేట-రైతు బజార్(3070)- MAL- 11680, MSL- 27551, 27823, 27996, 28908, SRS- 332, 377, 378, 380, MHL- 338, సిద్దిపేట(1016)- MSL- 56486, MHL- 1364,

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సిద్దిపేట - హైదరాబాద్ రోడ్(5239)- MSL- 947,

**2వ వేలం తేదీ : 18.11.2024,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం. 6-6-11/3/14/1, 1వ అంతస్తు, బి. రాములు కాంప్లెక్స్, అంబేద్కర్ చౌక్, ఎం.జి. రోడ్, ఆదిలాబాద్ (ఆదిలాబాద్ జిల్లా) (2243)**

అదిలాబాదు-ద్వారకా నగర్(2244)- SRS- 202, ఆదిలాబాద్-M G రోడ్(2243)- MAL- 5968, MSL- 19453, ZIP- 59, MHL- 508, ఉట్నూర్(TE)(4987)- MAL- 946, MSL- 1712, ZIP- 34, MDL- 25,

**2వ వేలం తేదీ : 20.11.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హౌస్ నెం: 5-5-72, 1వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి పైన, వివేకానంద కాలనీ, కామారెడ్డి (కామారెడ్డి జిల్లా) (3414)**

బాన్సువాడ(AP)(2299)- MAL- 10992, 12467, 13296, MSL- 28675, 28676, 29195, MDL- 208, బాన్సువాడ-నిజాంబాద్ రోడ్(3986)- MAL- 5756, MSL- 11746, 12046, 12189, SRS- 5, 62, కామారెడ్డి-వివేకానంద కాలనీ(3414)- MHL- 1251, యెల్లారెడ్డి(TE)(4746)- MAL- 1546, SRS- 98, WBP- 130,

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- బాన్సువాడ-నిజాంబాద్ రోడ్(3986)- MSL- 16904,

**2వ వేలం తేదీ : 18.11.2024,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హౌస్ నెం. 5-11-24, 1వ అంతస్తు, షాప్ నెం. 5, దత్త సాయి కాంప్లెక్స్, మోహన్ ఎలక్ట్రానిక్స్ దగ్గర, పాత బస్ స్టాండ్, నిర్మల్ (నిర్మల్ జిల్లా) (3248)**

భైంసా(AP)(3662)- MAL- 14830, 15366, ZIP- 97, MHL- 146, 206, నిర్మల్(AP)(3248)- MAL- 12209, 13545, 13609, 13812, 14681, ZIP- 90, SRS- 21, 145, 237, 324, MHL- 612, 857, 861,

**2వ వేలం తేదీ : 18.11.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా) (4774)**

భీమ్గల్(TE)(4973)- MDD- 118, బోధన్(AP)(3948)- MAL- 7029, SRS- 185, 290, 354, MDL- 59, ఖానాపూర్(TE)(5152)- MAL- 1657, MHL- 17, 127, MDL- 314, నందిపేట్(TE)(4738)- MAL- 5546, MSL- 2955, 3580, SRS- 27, 109, నిర్మల్ - మంచిరియల్ X రోడ్(5153)- MAL- 651, MSL- 549, 677, MHL- 117, MDL- 184, 138, నిజామాబాద్ - క్వీలా రోడ్(5031)- MAL- 1558, నిజామాబాదు-వినాయక్ నగర్(4774)- MSL- 3715, ZIP- 60, MHL- 280, 13, 297, 299, నిజామాబాదు-కంఠేశ్వర్(2116)- MAL- 14672, MSL- 24952, 25114, WBP- 184, నిజామాబాదు(0886)- MAL- 16457, 16557, 19725, MSL- 58224, 59178, ZIP- 98, SRS- 261, 444, MDD- 30, నిజామాబాదు-ఆర్మూరు(2840)- MAL- 9798, 11083, 12350, 13652, MSL- 16188, 16189, 16190, SRS- 165, 155, MHL- 104, MDL- 163, 165, నిజామాబాద్-హైదరాబాద్ రోడ్(2730)- SRS- 386, MHL- 384, నిజామాబాద్-బోధన్ రోడ్(2392)- MAL- 15723, MHP- 577, MSL- 29231, SRS- 119, 120, 587, MHL- 397,

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- ఖానాపూర్(TE)(5152)- MSL- 7548, నిజామాబాద్ - క్వీలా రోడ్(5031)- MSL- 4603, 4653, నిజామాబాదు-వినాయక్ నగర్(4774)- MLM- 497, నిజామాబాదు-ఆర్మూరు(2840)- MSL- 21467, నిజామాబాద్-బోధన్ రోడ్(2392)- MSL- 36315

**2వ వేలం తేదీ : 19.11.2024,11:00AM, వేలం చిరునామా : జగిత్యాల - ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 2-5-259, మొదటి అంతస్తు, రాంబజార్ రోడ్, జగిత్యాల (జగిత్యాల జిల్లా) (4340)**

జగ్తియల్(AP)(4340)- MAL- 5405, TMS- 126, కోరుట్ల(AP)(3716)- MAL- 5871, 5998, MSL- 10536, 10544, 10618, SRS- 97, 184, MHL- 303, MDL- 272, MDD- 154, మెట్పల్లి(AP)(2468)- MAL- 11579, 14348, 14413, MSL- 18529, SRS- 98, 99, 462, MHL- 343, MDL- 492, MDD- 202,

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- జగ్తియల్(AP)(4340)- MSL- 12916,

**2వ వేలం తేదీ : 20.11.2024,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 30-127, మొదటి అంతస్తు. అమరకృష్ణ లాడ్జి, ఎస్.జి రోడ్, జడ్చెర్ల-509301, మెహబూబ్‌నగర్, తెలంగాణ (మెహబూబ్‌నగర్ జిల్లా) (2214)**

జన్నారం(TE)(5113)- MHL- 50, 114, 481,

**2వ వేలం తేదీ : 20.11.2024,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం. 2, ఎస్‌హెచ్ 9, 1వ అంతస్తు, పోలీస్ స్టేషన్ ప్రక్కన, పోతిరెడ్డిపల్లి "X" రోడ్, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా) (2632)**

జోగిపేట్(AP)(4443)- MAL- 6170, 9340, ZIP- 35, నారాయణఖేడ్(AP)(4287)- MAL- 9076, 9416, ZIP- 96, 116, SRS- 96, పోతిరెడ్డిపల్లి(AP)(2632)- MAL- 6922, MSL- 16905, 17000, సదాశివపేట్(AP)(2631)- MAL- 16132, 16215, 16259, MDL- 213, సంగారెడ్డి(0878)- MAL- 15707, 17661, 17702, MSL- 46957, SRS- 116, 115, 325, 417, 422, 468, MHL- 720, MDL- 166, TMS- 134, సంగారెడ్డి-భవాని నగర్(3013)- MAL- 6745, 7672, 7914, జహీరాబాద్-అల్లీపూర్(4119)- MSL- 30708, 31576, 31716, SRS- 152, 153, 170, 171, 517, MHL- 1027, 1459,

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- పోతిరెడ్డిపల్లి(AP)(2632)- MSL- 21691, 22057, 22396, సంగారెడ్డి(0878)- MHL- 5383, సదాశివపేట్రాఘవేంద్ర నగర్(TE)(5204)- MHL- 309,

**2వ వేలం తేదీ : 20.11.2024,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం - 3-9-124 మరియు 3-9-125, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రక్కన, ఆటో నగర్ మెదక్ (మెదక్ జిల్లా) (4212)**

మెదక-ఆటో నగర్(4212)- MDD- 131, మెదక్-రితెహౌస్ బజార్(0769)- SRS- 176, నర్సాపూర్(AP)(3581)- MSL- 17390, SRS- 9, తూప్రాన్(AP)(3836)- MSL- 12908, 13069, MHL- 883,

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- నర్సాపూర్(AP)(3581)- MSL- 23260,

**2వ వేలం తేదీ : 19.11.2024,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-7-10, 1వ అంతస్తు, శ్రీ సాయి రాధాకృష్ణ కాంప్లెక్స్, అంబకర్ చౌక్ దగ్గర, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, గాంధీ రోడ్, సిరిసిల్ల (సిరిసిల్ల జిల్లా) (2383)**

సిరిసిల్ల(AP)(2383)- MAL- 9838, 12626, 14192, MSL- 25265, 25721, 26027, ZIP- 35, MHL- 1152, 1484,

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సిరిసిల్ల(AP)(2383)- MSL- 36186, MHL- 4651,

గమనిక:- వేలం వేసే తేదీ (09.11.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టి సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : నిజామాబాదు
Date : 30.10.2024

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

# యశోద హాస్పిటల్స్‌లో 'బ్రెయిన్ స్ట్రోక్'పై అవగాహన కార్యక్రమం

- పక్షవాతం ముప్పునుండి ప్రాణాలను కాపాడే ప్రపంచస్థాయి "మెకానికల్ థ్రోంబెక్టమీ"
- DTAS–డైరెక్టటు ఆంజియో సూట్, 'న్యూరో-ఆంజియో' టెక్నాలజీతో బ్రెయిన్ స్ట్రోక్ పేషెంట్లకు కొత్తజీవితం






**హైదరాబాద్, 29 అక్టోబర్ 2024:** 'వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే' సందర్భంగా సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బ్రెయిన్ స్ట్రోక్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రెయిన్ స్ట్రోక్ పేషెంట్లలో కొత్త చికిత్స విధానాలు, అందుబాటులోకి వచ్చిన సాంకేతికతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. పక్షవాతం(బ్రెయిన్ స్ట్రోక్) అనేది మనిషిని తెలియకుండానే కుంగదీసే ప్రమాదకరమైన వ్యాధి. అప్పటి వరకు ఆరోగ్యంగా కనిపించే వ్యక్తిని అకస్మాత్తుగా వికలాంగుడిగా మారుస్తుంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. మహిళలతో పోలిస్తే పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మద్యం తాగడం, పొగతాగడం, దీర్ఘకాలిక వ్యాధులు, మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యల వల్ల పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువ కాబట్టి వయసు పెరిగే కొద్దీ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరని, ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగహన రావడం ఎంతో అవసరమని, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, రమేష్ మస్తీపురం, కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ తెలిపారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డా.పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ ట్రీట్మెంట్ కోసం అందు బాటులోకి తెచ్చిన అత్యాధునిక చికిత్స విధానం "మెకానికల్ థ్రోంబెక్టమీ" అని పిలువబడే ఒక కొత్త చికిత్సా సాంకేతికత చాలా మంది రోగులను వైకల్యం ప్రాణాపాయం నుండి కాపాడుతోంది. మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయినప్పుడు స్ట్రోక్ సంభవిస్తుంది, ఫలితంగా మెదడు కణాలకు తాత్కాలిక లేదా శాశ్వత నష్టం జరుగుతుంది. మెకానికల్ థ్రోంబెక్టమీ ప్రక్రియ రక్త నాళాలలో గడ్డలను క్లియర్ చేయడంలో సహాయపడుతుంది, మెదడుకు రక్త ప్రసరణను తిరిగి ఏర్పాటు చేస్తుంది. యశోద హాస్పిటల్స్ ఈ చికిత్సను అందించడంలో ముందంజలో ఉంది. ఈ అత్యాధునిక "మెకానికల్ థ్రోంబెక్టమీ" చికిత్స విధానం ద్వారా బ్రెయిన్ స్ట్రోక్ తరువాత కూడా తిరిగి మాములు జీవితం గడపగాల్గుతున్నారు. ఈ చికిత్స బ్రెయిన్ స్ట్రోక్ ప్రారంభ లక్షణాల తర్వాత 24 గంటల వరకు చేయవచ్చు అని. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డా.పవన్ గోరుకంటి చెప్పారు. యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరాలజిస్ట్, డాక్టర్. ఆర్. ఎన్. కోమల్ కుమార్, మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన తరువాత రక్త నాళాలను తిరిగి తెరవడానికి రెండు చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముందుగా, థ్రోంబోలిసిస్ ఇంజెక్షన్: ఇది పక్షవాతం ప్రారంభమైన 4–5 గంటల వరకు ఉపయోగపడుతుంది. రెండవది థ్రోంబెక్టమీ – పక్షవాతం వచ్చిన 24 గంటల వరకు చేయగలిగేది, ఇది స్టెంట్ ద్వారా రక్తనాళంలో రక్తప్రసరణకు అడ్డుగా ఉన్న దానిని తొలగించే పద్ధతి. పక్షవాతం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెళ్లగలిగితే, పక్షవాతం వచ్చినా యధావిధిగా జీవించగలు గుతారు. వైద్యరంగంలో అత్యుత్తమ వైద్య సేవలను అందిం చడంలో ఎప్పుడూ ముందుండే యశోద హాస్పిటల్స్, DTAS (డైరెక్ట్ టు యాంజియో సూట్)తో "బై-ప్లేన్ న్యూరో యాంజియో ప్రొసీజర్ సూట్" అనే అత్యాధునిక సాంకేతికతను ప్రారంభించి ఎంతో మంది బ్రెయిన్ స్ట్రోక్ పేషెంట్లను కాపాడగాల్గామన్నారు. పక్షవాతం వచ్చిన వ్యక్తులు వ్యాధి లక్షణాలు కనిపించిన తర్వాత స్ట్రోక్ సెంటర్‌కు చేరుకోగానే, ఎంత త్వరగా చికిత్స అందిస్తే అంత మెరుగైన ఫలితం వచ్చే అవకాశం ఉంటుంది. స్ట్రోక్ వచ్చిన తరువాత ప్రతి 1 గంట ఆలస్యం మంచి ఫలితం వచ్చే అవకాశం 30% గణనీయంగా తగ్గుతుంది. ఈ "బై-ప్లేన్ న్యూరో ఆంజియో ప్రొసీజర్ సూట్"తో బ్రెయిన్ స్ట్రోక్ రోగికి చేయవలసిన స్కానింగ్ పరీక్షలు, వాటి ఫలితాలు, తదుపరి చికిత్స నిర్ణయాలు చికిత్సలు (థ్రాంబోలైసిస్, థ్రాంబొక్టమి) లాంటివన్నీ కూడా ఒకే గదిలో, ఒకే మెషీన్ మీద చేస్తారు, తద్వార అమూల్యమైన గోల్డెన్ అవర్ సమయంలో, రోగికి సమయం వృథా కాకుండా థ్రాంబో లైసిస్ , థ్రాంబొక్టమి చికిత్స సత్వరంగా అందిస్తారు. సమయాను సారం చేసే ఈ చికిత్స వల్ల పక్షవాతం నుండి త్వరగా కోలుకొనే అవకాశం ఉంటుంది. ఈ సూట్ అధునాతన ఇమేజింగ్ సామర్థ్యాలను కలిగి ఉండి మరియు రోగి చుట్టూ 360 డిగ్రీలు కదలగలదు. బై-ప్లేన్ సిస్టమ్ అత్యంత వేగం కచ్చితత్వంతో రోగి ప్రాణాలను రక్షించే సంరక్షణను అందించడానికి మా బృందాన్ని సన్నద్ధం చేస్తుంది అని సీనియర్ న్యూరాలజిస్ట్, డాక్టర్. ఆర్. ఎన్. కోమల్ కుమార్ తెలియజేశారు.

## వైస్ ఛాన్సలర్‌ని కలిసిన డిప్యూటి మేయర్



**హైదరాబాద్, అక్టోబర్ 29 (నినాదం):** ఉస్మానియా విశ్వవిద్యాలయానికి నూతనంగా వైస్ ఛాన్సలర్‌గా నియామకమై పదవి బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కుమార్ మొలుగారంని మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.

# పత్తి కొనుగోళ్లలో మధ్య దళారులదే హవా..!?

- రైతులను నిలువు దోపిడీ చేస్తున్న మధ్య దళారీలు
- నియంత్రణ చేయ్యాల్సిన అధికారులే చోద్యం చూస్తున్న వైనం
- రైతుల పాలిట కాలక్షేపంగా అధికార యంత్రాంగం
- అధికారులకు మధ్య దళారిలా నిర్మూలన సాధ్యపడేనా.?
- దళారీ వ్యవస్థ నుండి రైతులకు న్యాయం చేయాలనీ వేడుకోలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 నినాదం న్యూస్**
వేల రూపాయలు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించి పత్తి పండించిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికి మధ్య దళారులు ధర తగ్గించి కొనుగోలు చేస్తుండ డంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. పెట్టిన పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతం రైతులను పరేషాన్లోకి నెట్టి వేసింది. గిట్టుబాటు ధర కాదు కదా కనీసం మద్దతు ధర కూడా దక్కేపరిస్థితి కనిపించడంలేదు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) పత్తి కొనుగోళ్లను ప్రారంభించలేదు. దీంతో దళారీలు తేమశాతంతో భారీ కోతలు విధిస్తు పత్తి కొనుగోలు చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లాలో పత్తి కొనుగోళ్లపై అధికార యంత్రాంగం కనీస దృష్టి కూడా పెట్టడం లేదు. ఒకటి రెండు మార్లు జిల్లా కలెక్టర్ సమీక్షలు నిర్వహించారు. కానీ అధికారులు మాత్రంక్షేత్రస్థాయిలో పత్తి కొనుగోళ్లను పర్యవేక్షించడం లేదు. దళారుల హవాతో తెల్ల బంగారం రైతులు దోపిడికి గురవుతున్నారు.

### ప్రతిఏటా వర్షాభావ పరిస్థితులు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏటా పత్తి సాగు విస్తీర్ణం పెరుగు తోంది. ఈ పంట సాగుతో రైతులు తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా తిరిగి అదే పంటను సాగు చేయడం గమనార్హం. ప్రతిఏటా వర్షాభావ పరిస్థితులు అధిక వర్షాలతో పత్తి రైతులు నష్టపోతున్నారు. అయినా కూడా ఇదే పంటను నమ్ముకొని రైతులు తిరిగి సాగు చేస్తున్నారు.

### మద్దతు ధర.. బహిరంగ మార్కెట్ ధర

సీసీఐ సంస్థ కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో పత్తి మిల్లర్లు ఇదే అదునుగా రెచ్చిపోతున్నారు. మిల్లుల వద్దకు రైతులు తీసుకవస్తున్న పత్తిని తేమ శాతం ఎక్కువగా ఉందని తిప్పి పంపిస్తున్నారు. మరోమార్గం లేకపోవడంతో రైతులు దళారుల చెప్పిన ధరలకు విక్రయిం చాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. పత్తిలో తేమశాతం 16 వరకు ఉన్నా క్వింటాలుకు రూ.6 వేల నుంచి రూ.6,500 చెల్లిస్తున్నారు. మద్దతు ధరతో పోలిస్తే క్వింటాలు వద్ద రైతులు రూ.1000 నుంచి 1,500 వరకు నష్టపోతున్నారు. దళారుల నిలువు దోపిడిని నియంత్రించడంలో అధికారులు విఫలం చెందుతున్నారు. పత్తి క్రయవిక్రయాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం దీంతో దళారులు నిలువు దోపిడీ చేస్తున్నట్టు పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పత్తి పంటపై రైతులు చూపుతున్న ఆసక్తి పత్తి దళారులకు లాభాలు కురిపి స్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సాగుచేసిన పత్తి పంట దిగుబడి ప్రారంభమైంది. నెల రోజులుగా రైతులు పత్తిని తీస్తున్నారు. ఇప్పటికే తీసిన పత్తిని ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న దళారులు కొనుగోలు చేస్తున్నారు రైతులకు మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేయాల్సిన సీసీఐ సంస్థ ఇప్పటివరకు జిల్లాలో అడుగు పెట్టలేదు. దీంతో దర్జాగా రోడ్లపైనే తూకం వేసి కొనుగోళ్లు చేస్తున్నారు దళారి చేతుల్లో పత్తి రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు.

## డివిజన్ మొదటి స్థానంలో నింపడమే తమ ధ్యేయం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ అభివృద్ధిలో మొదటి స్థానంలో నిల్పడం తమ దేయమని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆనంద్ రావు నగర్ మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహిస్తూ కాలనీ వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీ లోని అభివృద్ధి గురించి కార్పొరేటర్ కు కాలనీ సంక్షేమ సంఘం సమస్యలను వివరించారు. కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, ఇమ్రాన్, ఏ ఈ అభిషేక్, సూపర్వైజర్ రామారావు బి ఆర్ ఎస నాయకులు మల్లేష్ గౌడ్, సాజిద్, అరుణ్ , శరణ్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**గిరిజన సంక్షేమ శాఖా ఉప సంచాలకులు రమాదేవి**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 29(నినాదం న్యూస్ )** మంగళవారం రోజున కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో స్కూల్ కాంప్లెక్స్. ఎస్సీఆర్పిల సమావేశం నిర్వహించినారు ఈ సమావేశానికి గౌరవ పిఎంఆర్సీ. ఏసీఎంఓ.పూర్కా. ఉద్దవ్, ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎస్సీఆర్పిలను ఉద్దేశించి. గిరిజన సంక్షేమ శాఖా ఉప సంచాలకులు రామ దేవి, మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యా వికాసానికి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కచ్చితంగా పాఠశాల సమయానసరం వెళ్లి విద్య అందించాలని వారి పర్యవేక్షణ భాద్యత ఎస్సీఆర్పిలదే అని సూచించారు. కృత్యధార భోదన పద్ధతి ద్వారా విద్యాను అందించాలని. ఉపాధ్యాయులు డైరీ ఉపయోగించాలని. స్కూల్ గ్రాంట్ విషయంలో అందరు పాఠశాలకు వచ్చిన నిధులను పాఠశాలకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. స్కూల్ యూనిఫామ్ తొందరగా విద్యార్థులకు అందించాలని. మధ్యాహ్నం భోజనం మేనో ప్రకారం అందించాలని, పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాల్సిన భాద్యత ఉపాధ్యాయులుదేనని వాటి పర్యవేక్షణ భాద్యతలు ఎస్సీఆర్పిలదే అని. డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాలు అనుసారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కనీస ఇంగ్లీష్ సామర్థ్యాలు వచ్చే విధంగా కృషి చేయాలని చెప్పారుముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరిత గతినా పూర్తి చేయించాలని కాంప్లెక్స్ ఫరిది లోని ఉపాధ్యాయులుకు సీఎల్‌ల మంజూరు చేసేటప్పుడు ఆ పాఠశాల మూత పడకుండా చూసుకోవాలని ఎస్సీఆర్పి వ్యవస్థ గిరిజన సంక్షేమ శాఖ విద్యాలో కీలక పాత్రని చెప్పారుయు డైస్‌లో అందరు తమ సమాచారం నింపాలి విద్యార్థులు ఎట్టి పరిస్థితిలో రేపిటర్ కావద్దు. విద్యార్థుల ఆధార్ అఫడేట్ చేయించే భాద్యత ఎస్సీఆర్పి లదే అని మాట్లాడారు. ఈ సమావేశంలో కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా 15మంది ఎస్ సీ ఆర్పిలు రొంపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్



**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్):** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపెల్లి మండలంలోని, ఎలగందల్ గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డితో కలిసి, ఐకేపీ సెంటర్ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మడుపు మోహనాచారి, కొత్తపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ , కొత్తపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ మల్లేశం, గ్రామ అధ్యక్షులు ఆరె మల్లేశం, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బీరం అంజనేయులు, సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

సంపాదకీయం

## లోక్‌పాల్ ఏర్పాటు..
# దర్యాప్తు సంస్థలకు స్వయంప్రత్తి

దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. కానీ ఇప్పుడా భయం లేకుండా పోయింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి సంబంధించి ఒక్క కేసులో కూడా దోషులకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. దర్యాప్తు సంస్థల నిజాయితీ కూడా లోపించింది. ఏ కేసును కూడా పక్కాగా విచరణ చేసి ధృవీకరించలేకపోతున్నారు. దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిల బెట్టాలి. అంతకన్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరిగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శక తను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి. గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంటకలిపాయి. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్దత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. రాజకీయ అవినీతి నిర్మూలనకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం. దీనికి కసరత్తు చేయాలి. ఎవరు అవినీతికి పాల్పడినా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకుని రావాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలుఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మిా సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగువిధంగా ప్రయత్నాలు చేయాలి.గత దశాబ్ద కాలంలో అంటే మోడీ హయాంలో నమోదైన ఇడి, సిబిఐ కేసుల్లన్నీ నీరుగారి పోతున్నాయి.ఈ కారణంగా చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం లేకూండా పోతోంది. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. విపక్ష పార్టీలు పని గట్టుకుని దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. దీనికి తగ్గట్లుగా దర్యాప్తు సంస్థల పనితీరు కూడా ఉంది.నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి. రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమాలకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని ఇడి,సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతట అవి సమర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగించుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదేశీయుల దృష్టిలో మనం ఎంతగా పలుచన అవుతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున పడిరది. రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగుతున్నాయి. రాజకీయ వ్యతిరేకులను లోపలేయడం కోసం మాత్రమే సిబిఐ పనిచేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసుకున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూటగట్టుకుంది. విపక్షాలను వేధించడానకే సిబిఐ పనిచేస్తోందన్న విమర్శలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎందుకంటే కాంగ్రెస్ కంటే భిన్నంగా మోడీ ఉంటారను కున్నా.. ఉండలేక పోతున్నారు.

## చీకటి వెలుగుల
# రంగేళి



**దివ్యకాంతుల దీపావళి**
**రేపా? ఎల్లుండా? అనే**
**అనుమానాలొద్దు**
**సందేహాలు నివృత్తి చేసిన**
**వేద పండితులు**
**31న దీపావళి**
**నవంబర్ 1న**
**కేదారేశ్వర వ్రతాలు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**

పండుగలు జరుపుకోవాలంటే పండితులు ఓ మాట చెప్పాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఒకప్పుడు క్యాలెండర్‌లో సిద్ధాంతులు చెప్పిన తేదీల ప్రకారమే పండుగలు జరుపుకునేవారు.. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితులకు తావులేకుండా పోతుంది. గడిచిన కొద్ది ఏండ్ల నుంచి ప్రతి పండుగను రెండు తేదీలలో జరుపుకోవడం అలవాటుగా మారింది. సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు జరుపుకోవాల్సి ఉండగా అనేక అపోహల నడుమ పండుగలు జరుగుతున్నాయి. అయితే ఈసారి కూడా కోటి కాంతులు నింపే దీపావళి పండుగపై కూడా అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు పండుగ ఏ రోజు జరుపుకోవాలనే సందేహాలు ప్రతి ఒక్కరిలో నెలకొన్నాయి. అయితే ఈ సందేహాలను నివృత్తి చేస్తూ వేద పండితులు తేదీలను, తిథితులను వెల్లడించారు. పురాణాలు, పంచాంగం ప్రకారంగా అక్టోబర్ 31 గురువారం సాయంత్రం 5గంటల నుండి అమావాస్య ప్రారంభం జరిగి నవంబర్ 1 శుక్రవారం రాత్రి 6:45 వరకు అమావాస్య ఉంటుందని, ఇందులోను ఆయుష్మాన్ యోగం స్వాతి నక్షత్రం కేవలం నవంబర్ 1 మాత్రమే నిండుగా ఉంటుందని చెబుతున్నారు. అమ్మవారికి ఇష్టమైన శుక్రవారం కూడా ఉంటుందని, దీపావళి కేదారేశ్వర నోములు లక్ష్మి పూజలు కొత్తనోములు నవంబర్ 1 న నిర్వహించుకోవడం శుభ ప్రదమని వేదపండితులు చెబుతూ దీపావళి పండుగపై నెలకొన్న అపోహాలకు నివృత్తి చేశారు.

**చెడుపై సాధించిన విజయానికి ప్రతీక దీపావళి**

చెడుపై సాధించిన విజయానికి ప్రతీకగా... చీకటిని పారద్రోలి వెలిగించే జ్ఞానదీపిక దీపావళిగా పిలుస్తుంటారు. శ్రీకృష్ణుడు సత్యభామ సమేతంగా నరకుడు అనే రాక్షసుడిని సంహరించి శ్రీరాముడు రావణుని వధించినందుకు వేడుకగా ఈ పండుగ ప్రసిద్ధి. కళ్లు చెదిరే దీపకాంతులు.. నోరూరించే పిండివంటల ఘుమఘుమలు.. నూతన వస్త్రాలు.. దిక్కులు పిక్కటిల్లేలా పటాకుల శబ్దాలు.. వేరేసి దీపావళి సోయగాలు అన్ని ఇన్ని కావని చెప్పచ్చు.. దీపావళి అంటేనే దీపాల పండుగ.. రంగు.రంగుల దీపాలతో ఇల్లంతా సుందరంగా అలంకరించుకుని పండుగ ఇదే. అమావాస్య చీకటి ఆకాశాన్ని దేదీప్యమానంగా వెలిగించే టపాసులు. అదంతా ఒక్క మనోహర ఆనందం.. దీపావళి దేశమంతా జరుపుకునే పండుగైనా ఆ ఉత్సాహాన్ని జరుపుకునే తీరులో మాత్రం ఉత్తరాదికి, దక్షిణాదికి తేడా ఉంది. దేశం మొత్తం మీద పిల్లలు మాత్రం టపాసులు కాల్చి ఆనందిస్తారు. అయితే దక్షిణాదిన నరకాసురుడి మీద శ్రీకృష్ణుడి విజయాన్ని దీపావళి గా



పరిగణిస్తారు. సిరిసంపదలు కలిగించే లక్ష్మీదేవికి ఆహ్వానం పలికేందుకు ప్రతి ఇంటిని ముస్తాబు చేసి 'నోములు' నోచు కుంటారు.

**ఋతువులు మారే వేళలో వచ్చే పండుగ...**

నిజానికి దీపావళి ఋతువులు మారే సమయానికి వస్తుంది. వర్షాలు వెనుకబడి వ్యవసాయ పనులు ముగుస్తాయి. వ్యవసాయ పనిముట్లు శుభ్రం చేసి పక్కకు పెట్టడం జరుగుతుంది. రాబోయే కాలపు చలిని తట్టుకునేందుకు ప్రజలు సిద్ధమవుతారు. బంధువులంతా ఒక చోటకు చేరుతారు. కొత్త పెళ్లిళ్లు చేసిన కుటుంబాలతో కూతుర్లు, అల్లుడిని ఆహ్వానిస్తారు. నోములు అయ్యాక ఇంటి ముందు దీపాలను వెలిగించడం ఆనవాయితీ.

**దివ్యకాంతుల దీపావళి నేపథ్యం**

హిందూ సంప్రదాయాల్లో మహాలక్ష్మి (గౌరీ దేవి) ని పూజించే పండుగ దీపావళి. నరకాసురుడనే రాక్షస రాజు అనేక మంది యువతుల్ని అనేక రకాలుగా వేధించేవాడు. ప్రజలను హింసిస్తూ ఆనందించేవాడు. అతనికి ఎదురే కాకుండా పోవడంతో అందరినీ కాపాడే భక్తజన శ్రీకృష్ణుడు విహారానికి బయలు దేరుతాడు. ఆ రాక్షస సంహారానికి తాను తోడు ఉంటానని సత్యభామ కూడా కృష్ణుడితో బయలుదేరి వెళ్ళి రాక్షస సంహారం చేస్తుంది. దీంతో నరకుడి పీడ వదులుతుంది. నరకుడి పీడ వదిలించినందుకు ప్రజలు దీపాలు వెలిగించి పండుగను జరుపుకుంటారు. అప్పటి నుంచి దీపావళిని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దీపావళి గురించి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ పురాణాలలో ఈ కథ ప్రాచుర్యం పొందింది. శ్రీ మహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీదేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా? నీ భక్తులను కరుణించవా? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూ.. త్రిలోకాధిపతీ.."నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మీ రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మీగా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మీగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని" సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మి ని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.

**దీపాలంకరణ, లక్ష్మి పూజ..**

దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వ తమోపహమ్ !
దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమ్మోస్తుతే !!

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనో వికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళామణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. పైగా ఈ దీపావళి శరదృతువులో అరుదెంచటం విశేషం. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒకమారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్దనున్న ఐరావతం అను ఏనుగు మెడలో వేస్తాడు అది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసనుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వ సంపదలు పోగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తిచెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వసంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి.

**31నధనలక్ష్మిపూజలు..**
**నవంబర్1న కేదారీశ్వర వ్రతాలు..**

**తొగిటి శివానందచారి,**
**వేద పండితులు, మహాముత్తారం**
**జయశంకర్ భూపాలపల్లి**



దీపావళి పండుగపై అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. పురాణాలు, పంచాగం ప్రకారం దీపావళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీ, ఈ క్రమంలో ఈ ఏడాది ఈ నెల 31న గురువారం నరక చతుర్దశి, మంగళహారతులు, సాయంత్రం 5:00 గంటల తర్వాత ధనలక్ష్మీ పూజలు నిర్వహించుకోవచ్చును. అలాగే నవంబర్ 1 శుక్రవారం దీపావళి పండుగ, శ్రీ కేదారేశ్వర వ్రతాలు (నోములు) చేకోవచ్చును. ఈ సంవత్సరం స్వాతీ నక్షత్రం, స్వాతి కార్తె వస్తుంది. ఈక్రమంలో కొత్త నోములు, పడిపోయిన నోములు చేసుకోవచ్చు. నవంబర్ 2 శనివారం ఉదయం 8 తర్వాత ఉద్వాసన. గౌరమ్మ నోము ఎత్తుకోవాలి. ఎవరికైన ఇబ్బంది ఉండి నోముకోలేని వారు పాత నోములు కార్తీక పౌర్ణమి వరకు వారి వీలు ప్రకారం నోము కోవచ్చు.

## భారీగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ

అమరావతి :

ఏపీలో భారీగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. 32 మందిని బదిలీచేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏడుగురు డిప్యూటీ కలెక్టర్లను ఏపీ సీఆర్‌డీఏలోకి పోస్టింగ్ ఇచ్చారు. ప్రొటోకాల్ డైరెక్టర్‌గా టి.మోహన్‌రావును నియమించారు. ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పి.రచనకు పోస్టింగ్ ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవాలయం ఈవోగా బాపిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఏపీ శిల్పారామం సొసైటీ సీఈవోగా వి.స్వామినాయుడిని నియమించారు. సీసీఎల్ఏ సహాయ కార్యదర్శిగా డి.లక్ష్మారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## పాతబస్తీ బాణాసంచా పేలుడులో ఇద్దరు మృతి

**హైదరాబాద్ :**

నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. గతరాత్రి పాత బస్తీ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. టపాసులు నిల్వ ఉంచిన ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన ఇద్దరు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు గత కొంత కాలంగా బాణాసంచా దుకాణం నిర్వహిస్తున్నారు. దీపావళి సందర్భంగా ముందుగానే టాపాసులు తీసుకువచ్చి ఇంట్లో నిలువ ఉంచు కున్నారు. రాత్రి ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిరి టపాసుల్లో పడడంతో మంటలు అంటుకున్నట్లు సమాచారం. ఒక్కసారిగా మంటలు పెరిగి ఇంట్లో ఉన్న బాణా సంచా మొత్తం పేలిపోయింది. ఈ పేలుడు దాటికి ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు వారి కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ దంపతులు మరణించారు. వారి కుమార్తె చికిత్స పొందుతోంది. బాణా సంచా ఇంట్లో నిలువ ఉంచవద్దని పోలీసులు చెబుతూనే ఉన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా దీపావళి టపాసులు విక్రయించే సమయంలో నిబంధనలు పాటించని దుకాణాదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డి హెచ్చరించారు.

## సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' లక్షలాది దీపాలు వెలిగించాలని నిర్ణయం ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏర్పాట్లు

# దీపావళి వేడుకలు అయోధ్య సిద్ధం

**అయోధ్య, నినాదం:**

దీపావళి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.



## కార్తిక మాస ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ



**కారేపల్లి , అక్టోబర్ 29 నినాదం న్యూస్**
కారేపల్లి గ్రామంలో రైల్వే స్టేషన్ రోడ్‌లో కొలువై ఉన్న శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా నిర్వహించే ఉత్సవాల కరపత్రాన్ని మంగళవారం నాడు శివాలయం భక్తమండలి, అర్చకులు నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ రెండవ తేదీ నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు కార్తీకమాసం ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబర్ 4వ తేదీ మొదటి సోమవారం స్వామివారికి పంచామృత అభిషేకములు, అర్చనలు, 11వ తేదీ రెండవ సోమవారం స్వామివారికి విశేష అభిషేకములు, లక్ష పత్రి పూజ, లక్ష బిల్వార్చన, 12వ తేదీ ఏకాదశి మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకములు, సహస్ర నామార్చనలు, 15వ తేదీ కార్తీక పౌర్ణమి సందర్భంగా పంచామృత సహిత ఏకాదశ రుద్రాభిషేకములు, సాయంత్రం 6 గంటలకు దీపోత్సవం, 7 గంటలకు జ్వాలాతోరణం, 18వ తేదీ మూడవ సోమవారం సహస్ర ఘటాభిషేకం, బిందెలతో జలాభిషేకం, 25వ తేదీ నాలుగవ సోమవారం స్వామివారికి అన్నాభిషేకం, 29వ తేదీ మాస శివరాత్రి సందర్భముగా విశేష పూజలు అర్చనలు స్వామివారి కల్యాణోత్సవం, డిసెంబర్ ఒకటవ తేదీ అమావాస్య సందర్భంగా శ్రీ రుద్ర లక్ష్మీ గణపతి సుబ్రహ్మణ్య, నవగ్రహ శాంతి హెూమము పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. భక్తులు కార్తీక మాసోత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం భక్త మండలి సభ్యులు ఎర్ర నరసింహారావు, చిన్ని శ్రీనివాసరావు, రాము ధరక్, ఆమంచి బుచ్చిబాబు, ఓరుగంటి రంగనాథ్, మైలవరపు సాయి భరత్, ఎర్ర మాధవ్, ఎర్ర సాయి ప్రవీణ్, ఓరుగంటి రాజు, పిల్లి వెంకటేశ్వర్లు, శివ ధరక్, జూపల్లి లాలయ్య, వాసిరెడ్డి సంపత్, ఎర్ర ప్రసాద్, చిన్ని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలకు రగ్గులు పంపిణీ

**- ఆదరించిన సుధా ఛారిటబుల్ ట్రస్ట్**



**సత్తుపల్లి, అక్టోబర్ 29 (నినాదం న్యూస్)**
సత్తుపల్లికి చెందిన సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు, సనాతన ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ వలస కూలీలకు మంగళవారం నాడు రగ్గులు పంపిణీ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు ప్రాంతం నుంచి సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు ప్రాంతంలో సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో కూలిపనులు కోసం వచ్చి గుడారాలలో ఉంటున్నారు. వారు చలిలో ముగ్గుతున్నారనే విషయం తెలిసిన సుధారాణి వారికి రగ్గులు, చిన్న పిల్లలకు స్వెటర్లు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. చలిలో మగ్గుతున్న తమకు రగ్గులు అందించి మానవతను చాటుకున్నారని ఈ సందర్భంగా వలస కూలీలు సుధారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసి యువత క్రీడలపై మక్కువ చూపాలి : సీఐ

**- యువకులకు వాలీబాల్ కిట్లు అందజేత**





**పినపాక, అక్టోబర్ 29, నినాదం న్యూస్**
ఆదివాసి యువత క్రీడలపై మక్కువ చూపాలని ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని సుందరయ్య నగర్, ఎర్రగుంట ఆదివాసి యువకులకు వాలీబాల్ కిట్లను ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్ కుమార్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ యువత ప్రక్కదోవ పట్టకుండా చెడు వ్యాసనాల కాకుండ ఆటలపై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ఆటలు ఆడటం వలన శరీర దృఢత్వం, మానసిక ఉత్సాహం కలుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆదివాసీ యువత పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ హఠాన్మరణం

**- దామరగిద్ద గ్రామంలో విషాదఛాయలు**

**చేవెళ్ల అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**



ఆటో డ్రైవర్ హఠాన్మరణం చెందిన ఘటన చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపారు వివరాలు ప్రకారం దామరగిద్ద గ్రామానికి చెందిన దొడ్డి అనంతయ్య(44) చేవెళ్ల కు గ్రామానికి ఆటో నడుపుకుంటూ,చిన్న చితక వ్యవసాయం చేస్తూ జీవనం గడిపే వాడు మంగళవారం రోజు కూడారోజు వారిగానే జీవనం గడపడానికి ఆటో తీసుకొని చేవెళ్లకు వెళ్ళాడు. చేవెళ్లలో ఆటో స్థాండ్ లోఆటో నిలిపి అందరితో సరదాగా ఉన్న వ్యక్తి సడన్గా ఛాతిలో నొప్పి వస్తుంది అని దెగ్గరలో హాస్పిటల్ వెళ్ళాడు అంతే హటాక్ రావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. దీనితో గ్రామంలో విషాదచయాలు అలుముకున్నాయి.మృతుడు అనంతయ్య (44)కు భార్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వ అధికారులు అయన కుటుంబనికి ఏదైనా సహాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

# న్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**- న్యాయ విద్యార్థులు మానవ విలువలు కలిగి ఉండాలి**
**- భాస్కర్ లా కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం**
**- ముఖ్యఅతిథులుగా మాజీ న్యాయమూర్తి చంద్రయ్య, ప్రొఫెసర్ జిబి రెడ్డి**

**చేవెళ్ల అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**
సమాజంలో మానవ విలువలను, హక్కులను కాపాడుతూ సమ సమాజ నిర్మాణానికి న్యాయవాదుల పాత్ర ఎంతో పవిత్రమైనదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య, యూనివర్సిటీ లా ఆఫ్ డైరెక్టర్ పి జిఆర్ఆర్‌సిడి ఈ ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ జిబి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని భాస్కర్ "లా" కళాశాలలో "లా" ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని జెబిఈఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంజయ్, కార్యదర్శి జెవి కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ భగవత్ గీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ లా, డైరెక్టర్, "పీజీఆర్ఆర్‌సిడిఈ" ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ జిబి రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి డాక్టర్ జి చంద్రయ్య మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో న్యాయ వృత్తి కీలకమని, న్యాయ విద్యార్థులు వృత్తిపరమైన నైపుణ్యాలను కలిగి ఉండాలని అన్నారు. మానవ విలువలు హక్కులు సామాజిక న్యాయం సమాజం పట్ల, సమగ్ర పరిశోధన అవగాహన కలిగి ఉండాలని




సూచించారు. మానవ హక్కులు విలువలతో కూడిన సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములుగా, విద్యార్థులు న్యాయవృత్తిని ఎంచుకోవడం అభినందనీయ మన్నారు.

న్యాయ విద్యార్థులకు పుస్తక పఠనం చేయాలనీఅన్నారు. అనంతరం న్యాయ విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమా నికి భాస్కరా లా కళాశాల కార్యదర్శి డైరెక్టర్ ప్రిన్సిపల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ రీత్యా బదిలీలు సాధారణం



**కొడంగల్ అక్టోబర్ 29 నినాదం న్యూస్**
ఉద్యోగ రీత్యా బదిలీలు సాధారణం అని చౌదర్ పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవిందర్ గౌడ్ అన్నారు. బొంరాస్ పేట్ మండలంలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నీలకంఠం, సురేష్, శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు.వారి స్థానంలో నూతనంగా ఏర్పుమల్ల పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, సర్దార్ అలీ, కిషన్‌లను సన్మానించారు. ఏఏపీసీ చైర్మన్ వసంత మాట్లాడుతూ ఏర్పుమల్ల పాఠశాలలో రెండేళ్ళుగా విధినిర్వాహణలో వారు చేసిన సేవలను కొనియాడారు. గ్రామస్థులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట్ల యాదగిరి, రైతు కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ ఎస్ఎమ్ సీ చైర్మన్ అనంతయ్య, పీఆర్టీయూ అధ్యక్షులు అనీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశీధర్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదుకు స్పందన



**చేవెళ్ల అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**
బిజెపి సభ్యత్వను మోదుకు ప్రజలనుంచి మంచి స్పందన వస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మునిసిపల్ పరిధిలో సింగపూర్ లో, మునిసిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్ అధ్యక్షతన సభత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ ముఖ్య అతిధిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి గారు, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. ప్రధాని మోడీ హాయంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, అన్నారు. బిజెపితోనే సురక్షితంగా ఉంటుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సభత్వ నమోదు ఇంచార్జ్), జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ మధు మోహన్ రెడ్డి గుండ్ర, మునిసిపల్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్ కుమార్, దయాకర్ రెడ్డి (సభత్వ నమోదు కో-కన్వీనర్), బూత్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన సివిల్ జడ్జి



**ఇల్లందు,అక్టోబర్29(నినాదం న్యూస్):**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సబ్ జైలును మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసి ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమతలేని ఖైదీలకు ఫ్రీ లీగల్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ ఎన్.చంద్రశేఖర్,సిబ్బంది శ్రీనివాస్,సాంబ,దుదియా,న్యాయవాది కీర్తి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ



**ఆళ్లపల్లి అక్టోబర్ 29 నినాదం న్యూస్**
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల వ్యాప్తంగా సుమారు 91750 చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు అహ్మద్ ఖాన్ సిబ్బంది అనిల్ సూర్య ప్రకాష్,నూరుద్దిన్, ఎంపీఓ సీతారామరాజు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**కొడంగల్ అక్టోబర్ 29 నినాదం న్యూస్ :** బొంరాస్ పేట్ మండలంలోని ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంగళవారం నాడు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. గ్రామానికి చెందిన బోయిని పద్మమ్మ, బుడగజంగం చెంద్రమౌళి లకు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకట్రాములు గౌడ్, మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డిల చేతుల మీద పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## దీపావళి కానుకగా మహిళలకు చీరలు పంపిణీ చేసిన చేగౌసుద్దీన్



**కారేపల్లి అక్టోబర్ 29 నినాదం న్యూస్**
కారేపల్లి మండలం సింగరేణి గ్రామపంచాయతీ బీసీ కాలనీలో బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం 50 కుటుంబాల మహిళలకు దీపావళి కానుకగా చీరలు అందజేశారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మహిళలతో మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా కల్పించారు. దీపావళి పండుగ సందర్భంగా 50 కుటుంబాలకు చీరలు అందించిన గౌసుద్దీన్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీ లూల ఖాన్ ,సద్దాం హుస్సేన్ ,షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూబాపై ఆర్థిక ఆంక్షలను ఎత్తివేయాలి : సిఐటియు




**కాప్రా అక్టోబర్ 29 (నినాదం న్యూస్)**
క్యూబా దేశంపై ఐక్యరాజ్యసమితిలో క్యూబాపై విధించిన ఆర్థిక ఆంక్షలను ఎత్తివేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపుమేరకు చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన సోషలిస్టు క్యూబా దేశంపైన దాదాపు 63 సంవత్సరాల నుండి అమెరికా ఆర్థిక ఆంక్షలను విధించిందని, దీనివలన క్యూబా దేశం ఆర్థికంగా దాదాపు1.499 ట్రిలియన్ డాలర్లు నష్టపోయిందని, పర్యాటకంగా క్యూబాలో అమెరికా ప్రయాణికులు ప్రయాణించకుండా ఆంక్షలు విధించిందని, దీనివలన ఆర్థిక వాణిజ్య,విదేశీ బ్యాంకింగ్ లావాదేవీలు జరగక ఆర్థికంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఆరోగ్య,ఆహార,వైద్య సాంకేతిక అవసరాలు తీర్చుకోలేక క్యూబా ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుదన్నారు. ఇప్పటికైనా అమెరికా తన దుష్ట బుద్ధిని విడనాడి క్యూబా పై విధించిన ఆర్థిక ఆంక్షలను వెంటనే ఎత్తివేసే దానికి చర్యలు తీసుకోవాలని,ఆ విధంగా ఐక్యరాజ్యసమితిలో తీర్మానాలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జే. చంద్రశేఖర్,గండూరి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. వెంకటేష్, గండూరి ఫుడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి వి సత్యనారాయణ, శివప్రా క్రెన్స్ ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్,ఆసీస్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్,ఎస్ పి ఎం ప్రధాన కార్యదర్శి టి.నరసింహ ప్రధాన కార్యదర్శి బి.ఆదాం ప్రధాన కార్యదర్శి సంతోష్ కార్మిక నాయకులు గోవిందు,కిష్టి ఆంజనేయులు, వీరయ్య, మునిస్వామి సోమా చారి, గోవిందు, కృష్ణ రెడ్డి, బీమా పాల్గొన్నారు.

### అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి : సిఐటియు




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్)**
సిఐటియు, జిల్లా అధ్యక్షులు అశోక్ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో క్యూబాపై అమెరికా ఆంక్షలకు నిరసనగా షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హెూటల్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్యూబా ప్రజలకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు.

క్యూబా పై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్భంధాన్ని, ఆంక్షలను విధిస్తూ ఆర్థిక వాణిజ్యాన్ని దెబ్బతెస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పసుల అంజయ్య ఈ, దేవదానం ఆది నాగరాజు బి, సత్యం పి,శంకర్ సందీప్, జాకీర్ హుస్సేన్, ముక్తార్ నాగేశ్వరరావు, కృష్ణ లక్ష్మణరావు వివిధ కంపెనీల కార్మికులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శన



**పలిమెల, అక్టోబర్ 29(నినాదం న్యూస్) :**
పోలీస్ అమరవీరుల సంస్మరణ ఉత్సవాల సందర్భంగా ఈరోజు పలిమెల మండల కేంద్రం లోని పలిమెల పోలీస్ స్టేషన్ ను పంకెన కేజీబీవీ హాస్టల్ విద్యార్థులు మరియు పంకెన , పలిమెల ప్రాథమిక పాఠశాలలో గల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా పలిమెల ఎస్సై శ్రీ తమాషా రెడ్డి విద్యార్థులకు పోలీస్ స్టేషన్ విధులు మరియు పోలీస్ స్టేషన్ లో గల పోలీస్ వారు వినియోగించే పరికరాలు, ఆయుధాల గురించి వారికి వివరించి వారిని ఉత్తేజపరచడం జరిగింది అలాగే విద్యార్థులను బాగా చదువుకొని తల్లిదండ్రులకి మంచి పేరు తీస్కొని రావాలని, దేశ భవిష్యత్తు మీ మీదనే ఆధారపడి ఉందని వారినీ ఉత్సాహపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై పలిమెల తో పాటు కేజీబీవి ఉపాధ్యాయులు సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

### -పదిమంది అరెస్టు రెండు కోళ్లు నగదు స్వాధీనం




**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 29 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో సోమవారం రాత్రి గణపురం పోలీసులు కోడిపందాల స్థావరాలపై దాడులు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. రెండవ ఎస్ఐ పి.లాల్, సిబ్బంది యాకేష్,, రంగయ్య, సందీప్, ప్రశాంత్, లతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు కొత్తపల్లి సమీపంలో మక్తుమ్ అలీ ఇంటి వద్ద స్థలం లో ప్రభుత్వం నిషేదించిన కోడి పందెలను ఆడుతున్నట్లు గుర్తించారు. పది మంది వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఇద్దరి వద్ద రెండు కోళ్ళు దొరికినట్లు తెలిపారు. పందాల వద్ద ఉన్న పది మందిని అదుపులోకి తీసుకుని విచారించగా షబ్బీర్ , బాబా మహబూబ్ ఎండి అబ్బాస్ సైదు నన్నే సహేబ్ సాదిక్ ఎండి. సలాబత్ ఖాన్ ఇమామ్ బడేసాహేబ్ లు ఉన్నట్లు గుర్తించారు మండల కేంద్రానికి చెందిన వీరందరూ బోళ్ల వ్యాపారం చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.వారి వద్ద నుండి రెండు పందెం కోళ్ళు రూ. 1000 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పద్మ బ్రాహ్మణ సంఘంను ఘనంగా సన్మానించిన భారతి చారిటబుల్ ట్రస్ట్



**వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ రామన్నపేట లో దీపావళి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో హనుమకొండ జిల్లా పద్మ బ్రాహ్మణ సంఘం నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా గౌరవ సంఘ అధ్యక్షులు బింగి రమేష్ ఆచార్యులు, అధ్యక్షులు మలిపెది కృష్ణశాస్త్రి, ఉపాధ్యక్షులు మార్త రాజ్ కుమార్ శాస్త్రి, సహకార కార్యదర్శి రంగు యాదగిరి, చిందం కరుణాకర్, కోశాధికారి మార్త వేణుగోపాల్ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించడం జరిగినది. పౌరోద్యమనేది ఒకే జాతి సంబంధించింది కాకుండా మార్కండేయ వంశానికి చెందిన వివిధ రకాల గోత్రాల వారు ఇతరులకు దీటుగా పౌరోహిత్యం చేస్తూ పంచాంగాలు స్వయంగా వ్రాస్తూ, జాతకాలు రాస్తూ ఇతరత్రాన్ని కార్యక్రమంలో సమాజం కు సేవ చేస్తున్నారు. మార్కండేయుడు తన మరణాన్ని జయించినవాడని, అంతటి మార్కండేయ వంశస్థులు దినదినాభివృద్ధి చెంది పౌరులకు సమాజానికి ప్రజలకు అందరికీ తమ సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్, ట్రస్ట్ భారతి, ఆర్గనైజర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కోదాడ (అనంతగిరి ),అక్టోబర్ 29(నినాదం న్యూస్):**
తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో 16వ రోజు మంగళవారం సైతం అన్నదానం కొనసాగింది.. దాతల సహకారంతో 48 రోజులపాటు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని దాతలు ఎవరైనా ఉంటే సహాయ సహకారాలు అందించేందుకు దేవాలయ కమిటీని సంప్రదించవలసిందిగా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, ఎరసాని రవి ,గవిని రామకృష్ణ , సిహెచ్ రామకృష్ణ ,కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్ ,గాదం శ్రీను, జంగా శ్రీను ,దండు రమేష్ 380 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పోలీసు విధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్‌హౌస్

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 29 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పోలీసు అమరవీరుల సంస్మరణ (ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎస్పి కిరణ్ ఖరే పాల్గొని, ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన దాదాపు 500 మంది,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులకు పోలీసు వీధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే . తెలిపారు పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, నూతన చట్టాల గురించి, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్





నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు.అనంతరం ఎస్పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా భూపాలపల్లి జిల్లా పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఓపెన్ హౌస్ కార్యక్రమం లో భాగంగా, విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు, షీ టీమ్స్, ట్రాఫిక్, పోలీస్ విధులు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిస్టమ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగిందన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు, సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. నూతన చట్టాలు, పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి వివరించారు. విద్యార్థినీ విద్యార్థులకు కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్, విహెచ్ఎఫ్ సెట్ ల గురించి అవగాహన, కల్పించడంతో పాటు, బాలికలు మరియు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం, షీ టీమ్స్ పని తీరు, పోలీసు శాఖకు సంబంధించిన వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు,, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు. వివిధ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పశుగణన నమోదు చేపట్టాలి

- గణనకర్తలకు రైతులు సహకరించాలే
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం న్యూస్):**
జిల్లా వ్యాప్తంగా ఖచ్చితత్వం, పారదర్శకంగా పశు గణాంకాల నమోదు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పశు గణన వాల్‌పోస్టర్ ను అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె. కొమురయ్యలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేటి నుంచి నాలుగు నెలల పాటు 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఇందుకోసం జిల్లాలో 28 మంది పశుగణన కర్తలు, 9 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 9 మండలాలు 336 రెవెన్యూ గ్రామాల్లో పశు గణన జరుగుతుందన్నారు. జిల్లాలోని 99459 మంది కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. ఈ పశు



గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు గణనకర్తలకు సహకరిస్తూ కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నరసింహ, డాక్టర్ బీ.నవత, పశు వైద్యాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎక్యూ ప్రమాణాలకు లోబడి బియ్యం నిల్వలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**
బఫర్ గోదాంలలో ఉంచిన బియ్యం నిల్వలు ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఏ క్యూ ప్రమాణాలకు లోబడి మాత్రమే ఉన్నాయని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ బి. రాంపతి తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా గోవిందరావుపేట, తాడ్వాయిలోని రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ జిల్లా రైస్ మిలర్ల ద్వారా అనుమతించి నిల్వ ఉంచిన బియ్యం గోదాంలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్ల నుంచి మిల్లింగ్ చేసి కష్టం మిల్లింగ్ కింద వచ్చిన బియ్యాన్ని వాటి నాణ్యత ప్రమాణాలను పరిశీలించి మాత్రమే తీసుకోవాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. గోవిందరావుపేట, పస్రా పరిధిలోని పలు రేషన్ షాపులను తనిఖీ చేశారు. అక్కడ కూడా బఫర్ గోదాంల నుంచి వచ్చిన బియ్యం చాలా బాగున్నాయని, బలవర్ధక మైన బియ్యం వస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత ఎలా ఉన్నాయని కార్డు దారులను ప్రశ్నించగా సరఫరా అవుతున్న బియ్యం




మంచి నాణ్యత ప్రమాణాలతో, మంచి పోషకాలు కలిగిన బలవర్ధకమైన బియ్యం సరఫరా అవుతున్నాయని, ప్రతినెలా రేషన్ షాపుల నుండి తీసుకొని తింటున్నామని, చాలా రుచికరంగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. అనంతరం గోదాం అధికారులకు, టెక్నికల్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు.

# గుడుంబా స్థావరాలపై దాడి

**పలిమెల నినాదం అక్టోబర్ 29:** మంగళవారం పలిమెల మండల%శీ%లోని సర్వాయిపేట, పలిమెల గ్రామాలలో అబ్కారీ శాఖ మరియు పలిమెల పోలీసు వారు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పలువురి ఇళ్లలో గుడుంబా పానకం మరియు గుడుంబా ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ తనిఖీలల్లో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య , శిరీష రెడ్డి మరియు పలిమెల ఎస్సై తమాషా రెడ్డి పాల్గొన్నారు. పలిమెల ఎస్సై శ్రీ తమాషా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 200 లీటర్ల గుడుంబా పానకాన్ని, 40 లీటర్ల గుడుంబా నీ స్వాధీనం చేసుకొని భాధ్యల పైన కేసులు నమోదు చేసుకోవడం జరిగింది అని తెలిపారు. అలాగే గుడుంబాకికి బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గుడుంబానీ తయారు చేసిన,సరఫరా చేసిన,అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరీ దాటించవద్దని, కొత్తవారి సమాచారం తప్పకుండా పోలీస్ వారికి అందించాలనీ సూచించారు. అలాగే మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరిస్తూ వారికి సహాయం చేయడం ఆశ్రయం ఇవ్వడం చట్టరీత్య నేరం అని, వాటికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్తవారు వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం



తప్పకుండా ఇవాలి అని, కాలం చెల్లిన సిద్ధాంతాలతో అభివృద్ధి కి ఆటంకం కలిగించే బదులు జన జీవన స్రవతిలో కలిసి అభివృద్ధికి సహాయపడాలని మావోయిస్టులకి సూచించారు.ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సై శ్రీ కిష్టయ్య తో పాటు శిరీష రెడ్డి, ఎస్సై పలిమెల ,పాటు ఎక్సైజ్ కానిస్టేబుల్స్ %జప్త%.వెంకన్న, %=%.వెంకన్న , రమణ , వరుణ్ రెడ్డి , సివిల్ కానిస్టేబుల్స్ అరుణ్, శ్రావణ్ పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**చౌటుప్పల్ అక్టోబర్ 29(నినాదం న్యూస్ ):**
స్థానిక పరిశ్రమంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ అన్నారు. కుంట్లగూడెం గ్రామంలో డివైఎఫ్ఐ గ్రామ మహాసభలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో వందలాది పరిశ్రమలు ఉన్నాయని స్థానికంగా భూమి, నీరు, గాలిని వాడుకుంటున్నారని ఉపాధి అవకాశాలు కల్పించడంలో యాజమాన్యాలు మాత్రం మొండి చేయి చూపిస్తా ఉన్నారని అన్నారు. గ్రామాలలో డిగ్రీలు పీజీలు పూర్తి చేసి ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు అర్హులైన యువతకు వారందరికీ స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తదనంతరం డివైఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కుంట్ల గూడెం డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా గంగాదేవి రాజు, జంగిలి సాయి ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగింది 16 మందితో గ్రామ కమిటీని



ఎన్నుకోవడం జరిగింది.

# ఎఫ్.సి.ఐలో ఉద్యోగం రావడం ఆనందం

**నూతనకల్ అక్టోబర్ 29(నినాదం న్యూస్):**
నగరంలోని మంగళవారం నాడు భారతీయ విద్యాభన్ పాఠశాలలో రోజ్గార్ మేళ లో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నియామక లేఖను మండల పరిధిలోని సోమ్లతండా గ్రామానికి చెందిన గుగులోత్ రమేష్ కు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో అసిస్టెంట్ గ్రేడ్ త్రీ టెక్నికల్ క్యాడర్ ఉద్యోగం రావడం జరిగింది. మంత్రి ద్వారా నియాక పత్రాన్ని తీసుకోవడం ఆనందంగా ఉందని రమేష్ తెలియజేశాడు.




## జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### -కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు



**కోదాడ, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టేందుకు కఠిన చట్టాలను తీసుకురావాలని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడి శాల రఘు అన్నారు. గత కొన్ని రోజుల క్రితం హుజూర్నగర్ నియోజకవర్గ పాలకీడు మండల కేంద్రం జాన్ పహాడ్ దర్గా వద్ద జర్నలిస్టు 6టీవీ రిపోర్టర్ వెచ్చ సందీప్ పై జరిగిన దాడిని మంగళవారం ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాన్ పహాడ్ దర్గా వద్ద సందీప్ పై విచక్షణారహితంగా కత్తులతో దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడడం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు భయాందోళనలో కలగజేసాయన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులపై ఈ విధంగా దాడులు జరుగుతూ ఉంటే, ప్రభుత్వం స్పందించకపోవడం సరైన విధానం కాదన్నారు. ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులను ప్రభుత్వం తక్షణమే అరికట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## ఉద్యోగ హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

### -భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బంగారపు లింగస్వామి



**చౌటుప్పల్,అక్టోబరు 29(నినాదం న్యూస్):**
ఉద్యోగ హామీల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బంగారపు లింగస్వామి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓట్లను నమోదు చేసుకోవాలని, జాతీయ వాదులకు తమ మద్దతు తెలిపాలని కోరారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. దేశ సమైక్యత, జాతీయత, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే టిపియుఎస్ అభ్యర్థిని రేపు జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఆలెచిరంజీవి, ఉడుగు వెంకటేశం గౌడ్,ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, కణతాల అశోక్‌రెడ్డి, తొర్పునూరు కృష్ణ, కొండూరు దుర్గయ్య బత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రక్షణకై కఠిన చట్టాలు అమలు చేయాలి

### -మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ

**కోదాడ, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉండి, పేదోడి పక్షాన తన కలంతో ప్రశ్నించే జర్నలిస్టులపై గత కొంతకాలంగా అనేక దాడులు జరుగుతున్నాయని, ఈ విధమైన దాడులను ప్రభుత్వం ప్రోత్సహించకుండా తక్షణమే కఠిన చట్టాలను అమలు చేయాలని అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ....హుజూర్నగర్ నియోజకవర్గం పాలకీడు మండల కేంద్రం జాన్ పహాడ్ దర్గా వద్ద గత రెండు రోజుల క్రితం జర్నలిస్టు 6టీవీ రిపోర్టర్ వెచ్చ సందీప్ పై కత్తులతో దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడిన నిందితులను పట్టుకొని వారిపై కఠినమైన శిక్షలు విధించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి ప్రభుత్వాలు మారినా, జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని,జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, 6టీవీ రిపోర్టర్ వచ్చే సందీప జరిగిన దాడిని జరిపిన భరణి కఠినంగా శిక్షించాలన్నారు. ఆత్యాయత్నానికి పాల్పడిన నిందితులపై కఠినమైన చర్యలు తీసుకొని వారికి శిక్ష పడే విధంగా చూడాలని వారికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలు కొనసాగుతాయని ఇదేవిధంగా జర్నలిస్టుపై దాడులు జరిగితే సహించేది లేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నూతన కమిటీ సభ్యులను అభినందించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్ )**
కుత్బుల్లాపూర్ 131 డివిజన్, పద్మనగర్ ఫేజ్1 కాలనీ నూతన సంక్షేమ సంఘం ఎన్నికైన కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శ్రీశైలం గౌడ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మూత్ర సంక్షేమ సంఘం సభ్యులకు కూన శ్రీశైలం గౌడ్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సత్తిరెడ్డి, దయాకర్, ముత్యాలు, వెంకటేశ్వరరావు, శివ నాగిరెడ్డి, ఖాసీం పీరా, జై సింహా రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రసాద్, అరవింద్, సత్యం, క్రిష్ణా రావ్, వేణుమోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, ఠాకూర్ వినోద్ సింగ్, సుబ్బారావు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కరా చారి, చంద్రశేఖర రావు, నాగరాజు, రాజేష్, వినోద్ రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మదన్మోహన్‌కు కాస్ట్ ఛాంపియన్ అవార్డు




**మాదాపూర్ న్యూస్ (నినాదం)ప్రతినిధి**
సాఫ్ట్వేర్ ఇంటెలిజెన్స్ ప్రొఫెషనల్‌కు ఇచ్చే కాస్ట్ ఛాంపియన్ అవార్డు మదన్మోహన్ దక్కించుకున్నారు. ప్రపంచంలో అత్యున్నత పురస్కారం ఇది. కాకినాడ జిల్లా తొండంగి మండలం, శృంగ వృక్షం గ్రామానికి చెందిన మదన్మోహన్ తెలుగు పండిట్ కుమారుడు కెనడాలో అత్యంత పెద్ద కంపెనీ సి జి ఐ కన్సల్టెన్ కంపెనీలో గ్లోబల్ డైరెక్టర్గా పనిచేస్తున్నారు. ప్రపంచంలోనే వివిధ దేశాలకు సేవలు అందిస్తుంది . గ్లోబల్ డైరెక్టర్గా పనిచేస్తున్న మొగిలి మదన్ మోహన్‌కు ఈ కాస్ట్ సాఫ్ట్వేర్ గ్లోబల్ అవార్డు దక్కించుకున్నారు. సాఫ్ట్వేర్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ప్రొఫెషనల్‌కి ఇచ్చే అవార్డు ఇది. ఈ సందర్భంగా మదన్మోహన్ మాట్లాడుతూ తనకు దక్కిన ఈ అవార్డు తల్లిదండ్రులకు సూర్యనారాయణ,లక్ష్మి లకు అంకితం ఇస్తున్నట్లు చెప్పారు.

# గురు సాంగత్యంతోనే సత్ప్రవర్తన, సుగుణాలు అలబడతాయి

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ ఎన్సీఎల్ నార్త్ కాలనీలో రాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జగద్గురు శ్రీ భారతీ తీర్థ మహాస్వామి గురుపాదుక పూజ" కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గురుపాదుక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి గురువు సాంగత్యంతో సరైన నడవడిక, సత్ప్రవర్తన, సద్గుణాలు కనబడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు శిరీష ప్రవీణ్ రావు, సన్న రవి, నాయకులు నరేందర్ రెడ్డి, వేణు, రాము, జగన్మోహన్ రెడ్డి, రాంరెడ్డి, సంతోష్ రావు, చంద్రశేఖర్, చందర్ రాజు, సోమ శేఖర్, వేణు గౌడ్, శశిధర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సాయం చేయడంలోనే మధురానుభూతి

**- మధర్ థెరిస్సాకాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్**

**జవహర్ నగర్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్)**
సాయం చేయడంలోనే మధురానుభూతి కలుగుతుందని, దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలని మధర్ థెరిస్సాకాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ వికలాంగులకాలనీలో సేవాభారతి ట్రస్టు ఆధ్వర్యంలో మధర్ థెరిస్సాకాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ సమక్షంలో దివ్యాంగులు, వితంతువులకు దుప్పట్లు అందజేశారు. అనంతరం 80మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వెంకటరమణ, నారాయణశర్మ, ప్రవీణ్, హారిక, విజయ, సునితలక్ష్మి, రత్నప్రభ, సోషల్ వర్కర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర సర్వేకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 నినాదం న్యూస్:**
సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశంహాలు నందు ఇంటింటి సర్వే కార్యక్రమంఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వే కోసం ఎన్యూమరేటర్లు, ఎన్యూమరేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలంవారీగా ఎంపిడిఓలు, తహసీల్దార్లు ఎన్యూమరేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి,అవసరమైన చర్యలుతీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంలో ఎదురవుతున్న సమస్యలనివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటాఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటుచేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎన్యూమరేటర్లకు సంబంధించిన ప్రత్యేకశిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారాఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వే పనిని వేగంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎన్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా ఎన్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ప్రతి తహసీల్దార్, ఎంపిడిఓ దగ్గర గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్,57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్నిప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులులేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశిం చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలం వారీగా ఎంత జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్ లు, మున్సిపల్పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారిగా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమీషనర్ లు, ఏంపిడిఓ లను పూర్తి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాస్ట ర్ ట్రైనర్ లు పిపిటి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహన కల్పించారు. అంతకు ముందు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు జిల్లా అదనపుకలెక్టర్ లు లింగా నాయక్, సుదీర్,అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్డిఏఎ శ్రీనివాస్, సిపిఓ అశోక్, జిల్లాఅధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరి జీవితంలో వెలుగులు

**● కుషాయిగూడ ఏసీపీ మహేశ్**

**జవహర్ నగర్, అక్టోబర్ 29( నినాదం న్యూస్)**
రక్తదానంతో మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని, శాంతిభద్రతల పరిరక్షణలో విశ్రాంతి లేకుండా ఉండే పోలీసులు సామాజిక సేవలో భాగంగా రక్తదానం చేయడం గొప్ప విషయమని కుషాయిగూడ ఏసీపీ మహేశ్ అన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జవహర్ నగర్ ఎస్ హెచ్ వో సైదయ్య ఆధ్వర్యంలో మంగళవారం యాప్రాల్‌లోని డీఎన్‌ఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కుషాయిగూడ ఏసీపీ మహేశ్ హాజరై మాట్లాడుతూ రక్తాన్ని కృత్రిమంగా సృష్టిచలేమని, మనిషి ప్రాణాలను కాపాడే మహత్తర దానం రక్తదానమని, ప్రతి పౌరుడు రక్తదానాన్ని బాధ్యతగా తీసుకోని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. పోలీసులు త్యాగాలు, బలిదానాలు ప్రజలు గుర్తించాలని, శాంతిభద్రతలో పోలీసులు భాగస్వామం వెలకట్టలేనిదని అన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శిబిరంలో పోలీసులు, యువత 40మంది రక్తదానం చేయగా వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో



డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఎస్సై ఇద్రీస్అలీ, ఎస్సైలు రామునాయక్, లక్ష్మయ్య,వేణు మాధవ్ జవహర్ నగర్ పోలీసులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షిత ఫౌండేషన్ కృషి అభినందనీయం

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్ )**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజులరామారం డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంసిద్ధులవుటకు కావలసిన మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మెటీరియల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, పదవ తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అక్షిత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ సురేష్ కుమార్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, సురేష్, సుంకరి చందు, వెంకటేష్, నవీన్, శేఖర్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గాజులరామారం డివిజన్‌లో**

# సమస్యలపై సొంటి రెడ్డి పున్నారెడ్డి పాదయాత్ర



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ అధికారులతో కలిసి మంగళవారం నాడు పాదయాత్ర నిర్వహించారు. ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను సొంటి రెడ్డి పున్నారెడ్డి ఉప కమిషనర్ మల్లారెడ్డి దృష్టికి తెచ్చారు. గాజులరామారం డివిజన్‌లోని పి.పీ నగర్, పిఎం రెడ్డి నగర్, చిత్తారమ్మ దేవి నగర్, భవాని నగర్, సుందరయ్య కాలనీ, జయశంకర్ నగర్ కాలనీలలో సమస్యల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప కమిషనర్‌కు వివరించారు. త్వరతగతిన ఈ సమస్యలను పరిష్కరించాలని సొంటి రెడ్డి పున్నారెడ్డి సూచించారు. పాదయాత్ర సందర్భంగా ఉప కమిషనర్ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులు సిబ్బందికి ఉప కమిషనర్ మల్లారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ప్రజా నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




# బౌరంపేటలో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 20వ వార్డులోని జెఎన్ఎన్ యుఆర్ఎం లక్ష్మీ నగర్ కాలనీలో కౌన్సిలర్ మురళి యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ చైర్ పర్సన్ శంబీపూర్ కృష్ణవేణి క్రిష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ శివారు ప్రాంతాలలో కొత్త కొత్త కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని, జనాభా అభివృద్ధికి అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సలహాదారులు కామేశ్వర్ రావు, కాలనీ వాసులు లక్ష్మణ్, శ్యామ్, బాబీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 నినాదం న్యూస్:**
ఓటు హక్కు ప్రాముఖ్యతపై యువతలో అవగాహన కల్పించి ఓటర్ గా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఓటరు ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమావేశం నిర్వహించి ఓటర్ ముసాయిదాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వరకు నూతనంగా ఓటరు నమోదు, ఏవైనా మార్పులు చేర్పులతో పాటు ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించే దిశగా జాబితాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదుకు నవంబర్ 28వ తేదీ చివరి తేది వున్నందున నవంబర్ 9, 10 తేదీలలో ఓటుర్ నమోదుకు బూతు స్థాయిలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ



అవకాశాన్ని సద్విని చూసుకొని ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోదలచిన వారు ఫారం-8 ద్వారా అదేవిధంగా ఫారం-6 ద్వారా నూతన ఓటరుగా నమోదుకై దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 1133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఓటర్ ముసాయిదా జాబితాలో 9,90,858 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,88,679 మంది పురుషులు, 5,02,144 మంది స్త్రీల ఓటర్లతో పాటు 35 మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,68, 583 మంది ఓటర్లకు గాను 1,34,482 మంది పురుషులు, 1,34,092 మంది స్త్రీలు, 9 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,32,884 మంది ఓటర్లు నమోదు కాగా 1,15,531 మంది పురుషులు, 1,17,339 మంది స్త్రీలు, 14 మంది ఇతర ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తాండూర్ నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,45,941 ఉండగా 1,19,081 మంది పురుషులు 1,26,853 మంది స్త్రీలు 7 గురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో 2,46,450 మంది ఓటర్లలో 1,19,585 పురుష ఓటర్లు ఓటర్లు కాగా 1,23,860 మంది స్త్రీల ఓటర్లతో పాటుగా 5 మంది ఇతర ఓట్లు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాస్, పాండుగౌడ్, ఆర్ మైపాల్, రాజేందర్ గౌడ్, సత్యనారాయణ, మల్కయ్య ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ డి.ఉష్యా, సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి అండర్19 అర్చరీ క్రీడలను ప్రారంభించిన

## సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్ ):**
యస్ జిఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 ఆర్చరీ క్రీడలను కొత్తపల్లి వద్ద గల తేజస్ అకాడెమీలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక లాబాలు చేకూరు తాయని,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68 వ ఆర్చరీ క్రీడలు కరీంనగర్ లో జరగడం సంతోషరం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తేజస్ అకాడెమీ కరస్పాండెంట్ సతీష్ రావు క్రీడాకారులకు వసతి భోజన సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడల నిర్వహణ కన్వీనర్ మధు జాన్సన్ కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ద్రరాజు,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందేల్లి మహిపాల్,తేజస్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి,లక్ష్మయ్య, రాంబాబు,వేణు, కొరివి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కు 4 రోజులు సెలవులు

**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు ఈనెల 31 నుండి వచ్చేనెల 3 వరకు దీపావళి సెలవులు ప్రకటించినట్లు, తిరిగి నవంబర్ 4 సోమవారం మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు కాటన్ విడి పత్తి 13 14 క్వింటాళ్లు 133 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర 6,800 మాడల్ ధర 6600 కనిష్ట ధర 6000 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్స్ లలో 27 క్వింటాళ్లు 14 మంది రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర 6500 మోడల్ ధర 6400 కనిష్ఠ ధర 6200 పలికిందని మార్కెట్ సెక్రటరీ తెలిపారు. దీపావళి పండుగ అనంతరం మార్కెట్ కు రైతులు నాణ్యమైన పత్తిని తీసుకొని వచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించు కోవాలని కార్యదర్శి మల్లేశం రైతులకు సూచించారు. నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని మీకేమైనా సమస్యలు ఉంటే నేరుగా మా కార్యాలయానికి వచ్చి మమ్మల్ని సంప్రదించాలని ఆయన రైతులకు సూచించారు. మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మా దృష్టికి తీసుకురావాలని సెక్రెటరీ తెలిపారు. ఈ దీపావళి పండుగను రైతులు ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు

## టీడిపి అడ్‌హక్ కమిటీ, పార్లమెంట్ కన్వీనర్‌గా వంచ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024 -26 కొరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా నన్ను నియమించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు , యువగళం సారధి నారా లోకేష్ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా నియమకానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.నాపై మీరు చూపిన విశ్వాసాన్ని గౌరవిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ లు సీనియర్ నాయకుల సమన్వయంతో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేస్తూ, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కృషి చేస్తానన్నారు.

## కోటిలింగాల ఆలయ హుండీ లెక్కింపు



**వెల్గటూర్,అక్టోబర్29:(నినాదం న్యూస్):**
మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు.గత ఎనిమిది నెలల కాలంలో హుండీ ఆదాయం 3,16,519/- రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈఓ కాంతరెడ్డి తెలిపారు.ఆలయ హుండీ ఆదాయాన్ని ఆలయ అర్చకులు,సిబ్బంది, అధికారుల సమక్షంలో లెక్కించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమౌళి,సత్యసాయి సేవా సమితి జగిత్యాల జిల్లా మహిళా బృంద సభ్యులు,అర్చకులు నాగరాజ్ శర్మ, సంజీవ్ శర్మ, గ్రామ మాజీ సర్పంచ్ నక్క మౌనిక రవితేజ,ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే

### -కాంగ్రెస్ నేత ఉప్పు శ్రీనివాస్ పటేల్

**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**



ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగం పొందిన నాటి నుండి పదవి విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని హుజురాబాద్ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్ పటేల్ ములుగు జిల్లా రవాణా అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ సిరాజ్ ఉర్ రెహమాన్ పదవి విరమణ కార్యక్రమాన్ని భూపాల్ పల్లి జిల్లా మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వెళ్ళినారు. హుజురాబాద్ అనేక సేవలు నిర్వహించి అందరితో కలిసి మెలసి ఉండి ప్రజాప్రతినిధుల మన్ననలు పొందాలని తెలియజేశారు.

# నిరుద్యోగుల సమస్యలపై మండలిలో పోరాటం చేస్తా

- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్):**
విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం బోధన్ పట్టణంలో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా.. పలు పాఠశాలలో ఉపాధ్యాయ, అధ్యాపకులతో పాటు , బార్ అసోసి యేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం. చేస్తా నన్నారు శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగు లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యో గులు ఉపయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు.

## నిబంధనల మేరకే టపాసులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి

**జగిత్యాల, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**
దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసులు దుకాణాలు నిర్వహించేవారు లైసెన్స్ ఉన్నవారు మాత్రమే నిబంధన మేరకే షాపులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. టపాసులను జనావాసాలలో ఎట్టి పరిస్థితుల్లో నిలువ చేయరాదని ఇలా నిలువ చేసే వారిపై



చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, ఫైర్ ఎక్స్ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా పిల్లలు, పెద్దలు టపాసులు కాల్చే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకొని పండగను ప్రశాంత వాతావరణ%శీ%లో జరుపుకోవాలని సూచించారు.

### ఉద్యోగానికి రాజీనామా చేసి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ

**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్):**
రాబోయే ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీకి జరిగే ఎన్నికల్లోపోటీ చేయడానికి పులి ప్రసన్న హరి కృష్ణ సిద్ధమయ్యారు. ఈమేరకుఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బోయినపల్లి మండలం,గుండ న్నపల్లికి చెందినవిద్యాధికులు, ప్రొఫెసర్ పులి ప్రసన్నహరికృష్ణ ప్రస్తుతం మెదక్ జిల్లా గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఅసి స్టెంట్ ప్రొఫెసర్ గావిధులునిర్వ హిస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీ మేరకు తన 19 సంవత్సరాల సర్వీసును వదిలి సోమవారం ఉద్యోగానికి రాజీనామచేశారు. అనంతరంఅక్కడినుండి బయ లుదేరి కరీంనగర్ చేరుకున్న పులి ప్రసన్న హరికృష్ణకి సహ చరఉద్యోగులు,ఆయనపూర్వ, నేటి విద్యార్థులు, విద్యావంతు లు, మేధావులు స్వచ్ఛందంగా ఘనంగా స్వాగతంపలికారు. నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రసన్నపద్మనాయక కల్యాణ మండపంలో పాత్రికే యులసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లెక్చరర్గా ,అసి స్టెంట్ ప్రొఫెసర్ గా విద్యాశాఖ కు విద్యార్థి లోకానికి



అందిం చవలసిన సేవలను వృత్తిలో ఉండగానే అందిస్తూ వచ్చాను.అంతకుమించి సేవ చేయాలనే తపనతో విద్యావ్యవస్థనుబాగు పరచాలి అంటే నాయకుడైతేనే సాధ్యమనే దృక్పథంతో తన అసిస్టెంట్ ప్రొఫెసర్ బాధ్యత లకు రాజీనామా చేశానని ప్రసన్న తెలిపారు. పేద ధనిక అనుభేదం లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్య మైన విద్యను అందించేందుకు, విశ్వవిద్యాలయాలు విద్యాల యాలు కళాశాలలలో ప్రభుత్వ నాణ్యమైన ఉచిత విద్యను కార్పోరేట్ స్థాయిలలో అందిం చేందుకు కృషి చేస్తానని అన్నా రు.విధుల నిర్వహణ లోనే నాలుగు జిల్లాలలో ప్రచారం నిర్వహించానని తెలిపారు. వివిధ ఉద్యోగ సంఘాల నేత లను,నిరుద్యోగులు ఉద్యోగు లనుకలిశాననితెలిపారు.పూర్తి ప్రచార నిర్వహణ కోసం,పట్టబ ద్రుల ప్రతినిధిగా గెలుపు కోసం తమసేవకై,తన ఉద్యోగా నికి రాజీనామా చేసి వచ్చానని అన్నారు.అందరూ సహకరించి తన గెలుపుకు కృషిచేయాలని ఈసందర్భంగా కోరారు.ఎమ్మెల్సీగా తనను అత్యధిక మెజార్టితో గెలిపించాలని,విద్యావ్యవస్థకు,విద్యార్థి లోకానికి సేవచేసే బాగ్యం కల్పించాలని ప్రొఫసర్ ప్రసన్న హరికృష్ణ వేడుకొన్నారు.

### డిసిసి కార్యాలయంలో పట్టబద్రుల

## ఓటర్ నమోదు కోసం ప్రత్యేక సెల్ ప్రారంభం

- బరిలో ఎవరు నిలిచినా కాంగ్రెస్ మద్దతుదారునికే ఓటు వేయాలని కోరిన కాంగ్రెస్ నేతలు

**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్ ):**
మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు త్వరలో జరుగన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల ఓటర్ నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ అయినందున, జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా పట్టభద్రుల ఓటు నమోదు చేపట్టాలనే ఉద్దేశంతో పిసిసి, డిసిసి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, విభాగాల అధ్యక్షులతో కలిసి నేడు డిసిసి కార్యాలయంలో పట్టబద్రుల ఓటర్ నమోదు కోసం ప్రత్యేక సెల్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పర్యవేక్షణ కమిటీ సభ్యులు మడుపు మోహన్ లకు పలువురు పట్టబద్రులు ఫామ్ 18 ఓటరు నమోదు దరఖాస్తు ఫారంలను అందజేయడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ 2021 నవంబర్ 1వ తేదీకి 3 సంవత్సరాలు ముందు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు 2024 నవంబర్ 6 తేదీ లోపు తమ ఓటు నమోదు చేసుకోవాలని, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన




పట్టభద్రుల సైతం తిరిగి కొత్తగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది అని, ఇందుకోసం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విభాగం ద్వారా పట్టభద్రులకు ఎలాంటి సందేహాలు ఇబ్బందులు ఉన్న పరిష్కరించటానికి కృషి చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, విభాగాల అధ్యక్షులు శ్రీమతి కర్ర సత్య ప్రసన్నారెడ్డి, పడాల రాహుల్, ఎండి తాజుద్దీన్, పులి ఆంజనేయులు గౌడ్, పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, నాయకులు రామిడి రాజిరెడ్డి, నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్, హైమద్ అలీ, సిరిపురం నాగప్రసాద్, బోనాల మురళీ మనోహర్, గడ్డం శ్రీరాములు, శ్రీమతి లావణ్య, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎస్పీ కానిస్టేబుల్స్‌పై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

### -జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా టీజీఎస్పీ కానిస్టేబుల్స్ వారి హక్కుల కోసం నిరసన తెలిపే క్రమంలో ప్రభుత్వం కొన్ని చోట్ల అరెస్టులు కొంతమంది కానిస్టేబుల్స్ పై సస్పెన్షన్ వేటు వేయడం అత్యంత బాధాకరమని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు.మంగళవారం హుజురాబాద్ పట్టణంలో వాసు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ కానిస్టేబుల్స్ తో పాటు వారి కుటుంబ సభ్యులు నిరసన తెలుపుతున్న క్రమంలో ప్రభుత్వం కొంతమంది కానిస్టేబుల్స్ పై సస్పెన్షన్ వేటువేయడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులు వారు చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం వారి ఆవేదనగా గుర్తించాలన్నారు.తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల్లో అవలంబిస్తున్న ఏక్ పోలీస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి డిజిపిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వాసు కోరారు.శాంతి భద్రతల విభాగంలో భాగమైన స్పెషల్ పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్ కు గతంలో మాదిరిగా ప్రభుత్వం



రికార్డ్ పర్మిషన్ కింద సుమారు నాలుగు రోజుల వెసులుబాటు కల్పించడం ద్వారా కానిస్టేబుళ్లు కుటుంబ సభ్యులతో గడిపే వారని వారి బాగోగులు చూసుకునే అవకాశం ఉండేదని వాసు గుర్తు చేశారు.పాత విధానాన్నే ప్రభుత్వం కొనసాగించి వారికున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, మారముల్లా కిరణ్, మొలుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### 13వ రోజుకు చేరుకున్న మహా పాదయాత్ర

**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్):**
మంగళవారం మహా పాదయాత్ర 13 రోజు గడప నాగరాజు ఆధ్వర్యంలో భిచుపల్లి గద్వాల్ జోగులాంబ జిల్లా కృష్ణ నది లో సన్నాలు ముగించుకొని హనుమాన్ దేవాలయం లో పూజ లో పాల్గొన్న డి సంపత్ గురు స్వామి ఈ



సందర్భంగా గురుస్వామి మాట్లా డుతూ, ఈ మహా పాదయాత్ర బృందం ఈ లాగే ముందుకు కొనసాగాలని బిచుపల్లి హనుమాన్ దేవాలయం లో పూజలు జరిపిం చడం జరిగింది

## అనారోగ్యంతో 11 నెలల బాలుడు మృతి

### డాక్టర్ నిర్లక్ష్యమే కారణమని బంధువుల నిరసన.

### జమ్మికుంటలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత

### పోలీసుల రాకతో సద్దు మణిగిన వివాదం.



**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన 11 నెలల బాలుడు అనారోగ్యంతో మృతి చెందాడు. బాలుడు మృతికి డాక్టర్ నిర్లక్ష్యమే కారణం అంటూ బాలుడి బంధువులు కుటుంబ సభ్యులు హాస్పిటల్ ముందు నిరసనకు దిగారు. బాలుడు తల్లిదండ్రులు పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన సూరం నరేష్ నేహా దంపతుల కుమారుడు రియాన్స్ (11) రెండు రోజుల క్రితం పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పటల్ కు వైద్యం కొరకు రావడం జరిగిందని బాలుడు తల్లిదండ్రులు తెలిపారు. ఒకరోజు ఓపి చూసిన డాక్టర్ మందులు వాడమని ఇంటికి పంపించినట్లు వారు తెలిపారు. తెల్లవారి అనగా సోమవారం రోజు ఉదయం బాబు పరిస్థితి మరింత విషమంగా ఉండడంతో అదే హాస్పిటల్ కు తీసుకొని రాగా డాక్టర్ హాస్పిటల్ లో అడ్మిట్ కావాలని సూచించగా వారు ఆ ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ అయినారు. మంగళవారం ఉదయం బాబు పరిస్థితి విషమంగా ఉందని హనుమకొండకు తీసుకొని వెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు హుటాహుటిన హన్మకొండలోని మరొక ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకువెళ్లాగా బాలుడు మృతి చెందాడని మా బాబు మృతికి జమ్మికుంట లోని ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ నిర్లక్ష్యమే కారణమని సరైన సమయంలో వైద్యం అందించకపోవడం వల్ల మా బాబు మృతి చెందారని కుటుంబ సభ్యులతో కలిసి వారు హాస్పటల్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం దహనంలా పట్టణంలో పాకడంతో భారీ ఎత్తున హాస్పటల్ వద్దకు ప్రజలు గుమ్మిగూడారు అనంతరం విషయం తెలుసుకున్న జమ్మికుంట పోలీసులు హాస్పటల్ వద్దకు వచ్చి అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణ సీఐ వనగంటి రవి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిసింది. ఈ విషయంపై పట్టణ సీఐ వరగంటి రవిని వివరణ కోరగా బాలుడు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయలేదని అందుకే మేము కేసు నమోదు చేయలేదని తెలిపారు. ఈ విషయంపై హాస్పటల్ డాక్టర్ను వివరణ కోసం సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## విద్య సంస్థల ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

### -ఎస్ఎఫ్ఐ రిలే దీక్షల కు మద్దతు ప్రకటించిన శేఖర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్):**
కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రైవేటు విద్య సంస్థ ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వ డిమాండ్ ఎస్ఎఫ్ఐ రిలే దీక్ష కార్యక్రమం పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు తెలియజేసి ఫీజు రియింబర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వని డిమాండ్ చేసిన శేఖర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2020 నూతన విద్య విధన పథకం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలి లేకుంటే న్యాయ పోరాటం చేస్తాం అని ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. కరీంనగర్ నగరలో పలు విద్యాసంస్థలులో యాజమాన్యంతో, ఉపాధ్యాయులతో సమావేశాలలో పాల్గొన్నా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కొంతమంది డిగ్రీ ఉండి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గురించి సరైన అవగాహన లేక నాకు గతంలోనే ఓటు ఉంది.అది పని చేస్తుంది అని అనుకుంటున్నారు.గతంలో ఉన్న ఓటు కూడా ఇప్పుడు రద్దయి ఉంటుందనే విషయం, అది ఇప్పుడు ఓటు వెయ్యడానికి పనికి రాదనే సంగతి చాలా మందికి తెలియడం లేదని వివరించారు. అందరూ కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాలని తెలియజేశారు.జాబ్ కార్డు కానీ, టీజీపీఎస్సీ దగ్గర గొడవగాని ఇట్లాంటి అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.భూచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు , రామవరం లక్ష్మి, తేజస్ అకాడమీ సతీష్ రావు, ఢిల్లీ అకాడమీ సతీష్ రెడ్డి. ఎస్ ఎఫ్ ఐ నాయకులు అధ్యక్షులు శ్రీకాంత్ , రజినికాంత్, అరవింద్, ఉపాధ్యాయులు, జిల్లా ట్రస్మా బాధ్యులు పుర ప్రముఖులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నరు.

## శీతాకాలంలో కీళ్ల నొప్పులు పెరగకుండా ఉండాలంటే...

**-ఇంట్లోనే ఈ సింపుల్ చిట్కాలు ట్రై చేయండి**



మారుతున్న వాతావరణం కారణంగా పలు రకాల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. వాటిలో కీళ్ల నొప్పుల సమస్య ఒకటి. గతంలో ఈ సమస్య వృద్ధులను మాత్రమే ఇబ్బంది పెట్టేది.కానీ నేటి కాలంలో వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారు దీని బారీన పడుతున్నారు. నానాటికీ దిగజారుతున్న జీవనశైలి కారణంగా యువతలో ఈ సమస్య కనిపిస్తుంది. వాతావరణం చల్లగా మారడంతో ఈ సమస్య మరింత పెరుగుతుంది. అయితే దీని కోసం మందులు వేసుకునే బదులు ఇంటి నివారణ చిట్కాలు తీసుకోవడం మంచిది.. అవేంటో ఇక్కడ తెలుసు కుందాం. వాతావరణం మారడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో చలి తీవ్రతంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో కీళ్ల నొప్పులతో బాధపడేవారి సమస్యలు మరింత పెరుగుతుంది. కీళ్లనొప్పుల సమస్య అన్నికాలాల్లో కొనసాగుతూనే ఉన్నప్పటికీ, చలికాలంలో నొప్పి తీవ్రంగా వస్తుంది. దీని కారణంగా రోజువారీ పనులు చేసుకోవడం కష్టం అవుతుంది. చలి కారణంగా కీళ్లలో విపరీతమైన నొప్పులు రావడం, వేళ్లు, కాలి వేళ్లలో వాపు రావడం వల్ల దేనినైనా పట్టుకోవడం కూడా కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు రాసిచ్చే మందులు తీసుకోవడం కంటే ఇంటి నివారణ చికిత్సలు తీసుకోవడం ఉత్తమంగా ఉంటాయి.

**వ్యాయామం...**

శీతాకాలంలో కీళ్ల నొప్పి బాగా పెరిగినప్పటికీ, అసౌకర్యంగా ఉన్నప్పటికీ తేలికపాటి కదలికలతో వ్యాయామం చేస్తే, ఉపశమనం లభిస్తుంది. ఇది రక్త ప్రసరణను పెంచడంలో సహాయపడుతుంది. రక్తం వేడెక్కినప్పుడు, చేతులు, కాళ్ళలో వాపు తగ్గడం ప్రారంభమవుతుంది. కాబట్టి వైద్యుల సలహా మేరకు మీ సౌకర్యాన్ని బట్టి వ్యాయామం చేయాలి.

**స్ట్రెచింగ్...**

మీకు వ్యాయామం చేయడానికి సమయం లేకపోతే, రోజూ స్ట్రెచింగ్ కూడా చేయవచ్చు. దీనితో చేతులు, కాళ్ళలో కదలిక ఏర్పడి నొప్పి నుంచి వేగంగా ఉపశమనం కలిగిస్తుంది. మీరు కూర్చున్నప్పుడు కూడా స్ట్రెచింగ్ చేయవచ్చు.

**శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవాలి...**

చలి కారణంగా ఈ నొప్పి చాలా పెరుగుతుంది. అందుకే ఎల్లప్పుడూ శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి వెచ్చని దుస్తులను ఉపయోగించాలి. చేతులు, కాలి వేళ్లకు సాక్స్. గ్లోవ్స్ వినియోగించాలి.




# బ్రెయిన్ స్ట్రోక్‌తో జాగ్రత్త

**ఉన్నట్టుండి తూలిపడిపోతున్నారా.. రెప్పపాటులోనే కంటి చూపు పోయి అంతా చీకటి అవుతోందా..పెదవులు ఓ పక్కికి లాగినట్టు అవుతున్నాయా? అయితే తస్మాత్ జాగ్రత్త?అది బ్రెయిన్ స్ట్రోక్ లక్షణం కావచ్చు. గుండెపోటు వస్తే కాస్త ఆలస్యం అయితే ప్రాణం పోతుంది కానీ బ్రెయిన్ స్ట్రోక్ వస్తే అలా కూడా కాదు. మనిషిని బతికినంత కాలం అంగవైకల్యం భారిన పడేసి% మరొకరి మీద ఆధారపడే దీన స్థితికి తీసుకువస్తుంది. అందుకే స్ట్రోక్ లక్షణాలు కనిపిస్తే వెంటనే స్ఫందించాలంటున్నారు వైద్యులు. ప్రపంచ స్ట్రోక్ డేని పురస్కరించుకుని అసలు స్ట్రోక్ ఎందుకు వస్తుంది. స్ట్రోక్ వచ్చిన విషయాన్ని ఎలా గుర్తించాలి? బ్రెయిన్ స్ట్రోక్ రాకుండా ఏం జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలను ఇప్పుడు చూద్దాం.**

స్ట్రోక్ ఈ పదం చెప్తే చాలా మందికి గుండెపోటు గుర్తుకు వస్తుంది. అయితే వాస్తవానికి గుండెపోటుతో సమానంగా బ్రెయిన్ స్ట్రోక్ కూడా ప్రమాదకరమైందే అని చెప్తున్నారు వైద్యులు. బ్రెయిన్ స్ట్రోక్ వస్తే కొన్నిసార్లు ప్రాణం పోతుంది. ఇంకొన్నిసార్లు పక్షవాతం బారినపడతారు. తలలోని రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడి రక్తం సరఫరా నిలిచిపోవటం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. ఒక్కసారి స్ట్రోక్ బారిన పడితే నాలుగు గంటలలోపు సరైన చికిత్స అందించకపోతే మనిషి చనిపోవచ్చు లేదా జీవితకాలం వైకల్యం బారిన పడి మంచానికే పరిమితమవుతుంటారు. అందుకే బ్రెయిన్ స్ట్రోక్‌ని అత్యంత ప్రమాదకారిగా చెబుతుంటారు. శరీరంలోని ఓ చేయి బలహీనంగా అనిపించటం, అడుగువేసేందుకు కాళ్లు సహకరించకపోవటం, ఉన్నపళంగా బ్యాలెన్స్ తప్పి పడిపోతుండటం, కళ్లకు ఏమి కనిపించకుండా చీకట్లు కమ్మటం, మూతి ఓ పక్కకు తిరిగిపోతుండటం వంటివి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు. భారత్ లో ప్రతి నలభై సెకన్లకు ఒకరు బ్రెయిన్ స్ట్రోక్ భారిన పడుతుండగా%ో% నాలుగు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారని పలు నివేదికలు చెబుతున్నాయి. మరణాలకు దారి తీస్తున్న సమస్యల్లో స్ట్రోక్‌ది నాలుగో స్థానం అయినా దీనిపై అవగాహన మాత్రం అంతంత మాత్రమే. గుండె జబ్బులపై ఉన్న అవగాహనలో సగం కూడా బ్రెయిన్ స్ట్రోక్స్‌పై లేకపోవటం బాధాకరమంటున్నారు నిపుణులు.బ్రెయిన్ స్ట్రోక్స్ లో ప్రధానంగా రెండు రకాలు ఉంటాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్. ఇందులో మెదడులోని రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడటం వల్ల వచ్చే స్ట్రోక్. దాదాపు 87 శాతం బ్రెయిన్ స్ట్రోక్‌లు ఇలా రక్తనాళాల్లో అంతరాయం ఏర్పడటం వల్ల వచ్చేవే. రెండోది హిమోరేజిక్ స్ట్రోక్. మెదడులో రక్తస్రావం అయినప్పుడు ఈ తరహా స్ట్రోక్‌లు వస్తాయి. కేవలం 13 శాతం మాత్రమే ఈ తరహా స్ట్రోక్‌లు ఉంటాయి. మనిషి శరీరంలో ఏ అవయవం పనిచేయాలన్నా మెదడు నుంచే సంకేతాలు రావాలి. అలాంటి మెదడు రక్తనాళాల్లో రక్తం సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పుడు మనిషి మరణానికి దారి తీయటం లేదా పక్షవాతంతో కాళ్లు, చేతులు పనిచేయక శాశ్వత వైకల్యానికి దారి తీస్తోంది. దీంతో ఒక్కసారి స్ట్రోక్ బారినపడితే చాలు మనిషి జీవితం పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉంది. వాస్తవానికి బ్రెయిన్ స్ట్రోక్‌కి కారణాలు అనేకం. మెదడులో రక్తం గడ్డకట్టడం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ ప్రధాన కారణాలు కాగా.. కొన్ని రకాల గుండె జబ్బులు, వారసత్వం, ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవటం, తీవ్రమైన ఒత్తిడి, నిద్రలేమి, గురక, స్లీప్ ఆప్నియా వంటి అనేక కారణాలు స్ట్రోక్‌కి దారితీస్తున్నాయి. ఇటీవలే వాతావరణ మార్పులు సైతం స్ట్రోక్‌కి కారణమవుతున్నట్టు నిపుణులు గుర్తించారు. అయితే స్ట్రోక్‌కి సరైన సమయానికి గుర్తిస్తే బాధితులను కాపాడుకునే అవకాశం ఉంది. స్ట్రోక్ భారిన పడిన వారిని ఎంఆర్ఐ, సీటీ స్కాన్ వంటి సౌకర్యాలు ఉన్న ఆస్పత్రులకు తీసుకువెళ్లి.. టెస్టులు చేసి నాలుగు గంటలలోపే కొన్ని రకాల ఇంజక్షన్లు ఇవ్వటం ద్వారా బాధితులు శాశ్వత వైకల్యం భారిన పడకుండా కాపాడవచ్చు.సరైన జీవన విధానం, బీపీ, షుగర్‌లను నియంత్రణలో ఉంచుకోవటం ద్వారా స్ట్రోక్ రాకుండా కాపాడుకోవచ్చంటున్నారు వైద్యులు. అయితే స్ట్రోక్ వచ్చిన వారిని తక్షణం ఆస్పత్రులకు తరలించటంలో జాప్యం వద్దని%ో% నిమిషం పాటు జరిగే ఆలస్యం కూడా మనిషిని శాశ్వత వైకల్యం వైపు నెట్టేస్తుందని చెబుతున్నారు.



## చర్మంపై దురద, ఎర్రని దద్దుర్లు కనిపిస్తున్నాయా?

**వెంటనే అలర్ట్ అవ్వలేదంటే చిక్కులు తప్పవు**



సోరియాసిస్ అనేది దీర్ఘకాలిక చర్మ వ్యాధి. మన దేశంలో లక్షలాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. చాలా మంది దీనిని సాధారణ వ్యాధిగా భావిస్తారు. అందుకే పెద్దగా పట్టించుకోరు. అయితే ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గినప్పుడు వచ్చే చర్మవ్యాధి అని చాలా మందికి తెలియదు. సోరియాసిస్ ప్రాణాంతకం కాదు. కానీ ఇది మన మానసిక ప్రశాంతతను పాడు చేస్తుంది. సాధారణంగా మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ బలహీనపడి వ్యాధి కణాలపై దాడి చేసినప్పుడు సోరియాసిస్ వ్యాధి వస్తుంది. అయితే చాలా మంది సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ వ్యాధి బారీన పడుతున్నారు. దీనిపై ప్రజలను అప్రమత్తం చేయడానికి, అవగాహన కల్పించడానికి ప్రతీయేట అక్టోబర్ 29వ తేదీని ప్రపంచ సోరియాసిస్ డేగా జరుపుకుంటారు. ఈ రోజున ప్రజలకు సోరియాసిస్ చర్మ వ్యాధి గురించి దేశ వ్యాప్తంగా పలువురు నిపుణులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

**సోరియాసిస్ లక్షణాలు**

సోరియాసిస్ వచ్చిన వారి చర్మంపై దురదతో కూడిన ఎర్రటి పొక్కులు చర్మంపై కనిపిస్తాయి. సోరియాసిస్ వచ్చినప్పుడు మొదట చర్మం ఎర్రబడుతుంది. దీని కారణంగా చర్మంపై పొర ఎర్రటి దద్దుర్లు ఏర్పడతాయి. సాధారణంగా ఈ లక్షణాలు చల్లని వాతావరణంలో ఎక్కువగా కనిపిస్తాయి. ఇది కొత్త కణాలు నిరంతరం ఉత్పత్తి చేయబడటం వలన కాలక్రమేణా ఆరోగ్యకరమైన చర్మాన్ని ఇది పూర్తిగా పాడు చేస్తుంది. సుమారు ఒక నెల రోజుల్లో దీని కణాలు చర్మంపై పేరుకుపోతాయి. ఈ రకమైన శరీర పొరను ఏర్పరిచే కణాలు క్రమంగా నిర్జీవంగా మారి, అంతర్లీన కణాలను కొత్త చర్మాన్ని ఏర్పరచకుండా నిరోధిస్తుంది. ఈ వ్యాధి జన్యుపరమైన కారణాల వల్ల లేదా మానసిక ఒత్తిడి వల్ల వస్తుంది. ఫలితంగా శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలో అసమతుల్యత ఏర్పడుతుంది. అంతేకాకుండా పలు రకాల మందులను దీర్ఘకాలికంగా ఉపయోగించడం వల్ల కూడా సోరియాసిస్ వస్తుంది.

**లక్షణాలు**

దురద,చిన్న బొబ్బలు (చీముతో నిండిన బొబ్బలు),గోర్లు కింద రంగు మారడం,పెళుసుగా లేదా కఠినమైన గోర్లు,వాపు లేదా కీళ్ళ నొప్పులు,పొడి, పగిలిన చర్మం లేదా మచ్చలు,కీటకాల కాటు లేదా తీవ్రమైన వడదెబ్బ కారణంగా చర్మ సమస్యలు రావడం,స్మోకింగ్, సెకండ్ హ్యాండ్ స్మోక్,అధిక మద్యం వినియోగం,సోరియాసిస్‌కు చికిత్స.

క్రీమ్‌లు లేదా లేపనాలు

ట్యాబ్లెట్స్, ఇంజెక్షన్లు లేదా లైట్ థెరపీ

## మార్కెట్

### ఆ సమయంలో స్టాక్ కొనడం చాలా మంచిది..

**-దీపావళికి ముహూర్తం ట్రేడింగ్..!**



ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు ఈ రోజు ప్రత్యేకంగా ఒక గంట పాటు ట్రేడింగ్ నిర్వహిస్తాయి. దీన్నే ముహూర్తం ట్రేడింగ్ అంటారు. ఈ దీపావళికి కూడా ముమూర్తం ట్రేడింగ్ కు సమయం ఫిక్స్ చేశారు.దీపావళి సందర్భంగా స్టాక్ మార్కెట్ కు సెలవైనప్పటికీ ఇన్వస్టర్ల కోసం ఒక గంట పాటు తెరుస్తారు. ఆ సమయంలో చాలా మంది స్టాక్ లను కొనుగోలు చేస్తారు. ఈ ఏడాది నవంబర్ 1వ తేదీన ముహూర్తం ట్రేడింగ్ జరుగుతుంది. ఆ రోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకూ ఒక్కగంట పాటు అవకాశం ఉంటుంది. దీనికి ముందుగా సాయంత్రం 5.45 నుంచి 6 గంటల వరకూ అవగాహన సెషన్ నడుస్తుంది.ముహూర్తం ట్రేడింగ్ సమయంలో డబ్బులను ఇన్వెస్ట్ చేయడం మంచిదని చాలామంది భావిస్తారు. దానికి అనుగుణంగానే దీపావళికి గంట పాటు ట్రేడింగ్ నిర్వహించనున్నారు. హిందూ మత సంప్రదాయాల ప్రకారం దీపావళి నుంచి నూతన సంవత్సవం ప్రారంభమవుతుంది. దీన్నే సంవత్ అంటారు. ప్రస్తుతం సంవత్ 2080 జరుగుతోంది. దీపావళి నుంచి సంవత్ 2081 మొదలవుతుంది. ఏదైనా కొత్త పని ప్రారంభించడానికి ఇదే అనువైన సమయమని పెద్దలు చెబుతున్నారు. ఈ సమయంలో లక్ష్మీపూజ తర్వాత షేర్ బ్రోకర్లు ఒక గంట ట్రేడింగ్ చేస్తారు. ఈ సంప్రదాయం 1957లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో, 1992 నుంచి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో మొదలైంది.

**హెచ్ డీఎఫ్ సీ సెక్యూరిటీస్**

హెచ్ డీఎఫ్ సీ సెక్యూరిటీస్ సంస్థ పెట్టుబడిదారుల కోసం కొన్ని స్టాక్ లను సూచించింది. ముహూర్తం ట్రేడింగ్ లో వీటిలో పెట్టుబడులు పెట్టడం లాభదాయమని తెలిపింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా, జేకే లక్ష్మి సిమెంట్, జ్యోతీ ల్యాబ్స్ , ఎల్ అండ్ టీ ఫైనాన్స్, నాల్కో, నవీన్ ఫ్లోరిన్, ఎస్సీసీ లిమిటెడ్ , పీఎన్ బీ హౌసింగ్ ఫైనాన్స్ షేర్లు కొనుగోలు చేస్తే బాగుటుందని సూచించింది.

# సాహస వీరుల కోసం సూపర్ బైక్‌లు

మంచి మైలేజీ ఇచ్చే అడ్వెంచర్ బైక్ లలో హీరో ఎక్స్ పల్స్ 200 4వీ ఒకటి. దీని ప్రారంభ ధర రూ.1.47 లక్షలు, కాగా ప్రో వేరియంట్ కోసం రూ.1.54 లక్షలు ఖర్చుచేయాలి. 199.6సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ నుంచి 18.9 హెచ్ పీ,



17.35 టార్క్ విడుదలవుతుంది. ఐదు స్పీడ్ గేర్ బాక్స్, టెలిస్కోపిక్ ఫోర్కులు, మోనోషాక్ సెటప్, 276, 220 ఎంఎం డిస్కు బ్రేకులు, సింగిల్ చానల్ ఏబీఎస్ ఏర్పాటు చేశారు. దాదాపు 52 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది.రాయల్ ఎన్ ఫీల్డ్ హిమాలయన్ 450 బైక్ ధర రూ.2.85 లక్షల నుంచి రూ.2.98 లక్షల వరకూ పలుకుతోంది. దీనిలోని 452 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ నుంచి 39.47 హెచ్ పీ, 40 ఎన్ ఎం టార్కు ఉత్పత్తి అవుతుంది. ఆరు స్పీడ్ గేర్ బాక్స్, ముందు 41 ఎంఎం టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక మోనోషాక్ సెటప్, 320, 270 ఎంఎం డిస్కు బ్రేకులు, డ్యూయల్ చానల్ ఏబీఎస్ ఇతర ప్రత్యేకతలు. ఈ బండి సుమారు 32 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది.హెూండా సీబీ 200ఎక్స్ బైక్ దాదాపు 40 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. ఐదు స్పీడ్ ట్రాన్స్ మిషన్, ముందు భాగంలో యూఎస్ డీ ఫోర్కులు, వెనుక మోనోషాక్ సెటప్, 276, 220 ఎంఎం డిస్క్ బ్రేకులు, సింగిల్ చానల్ ఏబీఎస్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. దీనిలోని 184.4 సీసీ సింగిల్ ఇంజిన్ నుంచి 17.03 హెచ్ పీ, 15.9 ఎన్ ఎం టార్కు విడుదలవుతుంది. ఈ బైక్ రూ.1.48 లక్షల ధరకు అందుబాటులో ఉంది.సుజుకి వీ-స్ట్రోమ్ ఎస్ఎక్స్ బైక్ లో 249 సీసీ సింగిల్ సిలిండర్ ఏర్పాటు చేశారు. ఇది 26.11 హెచ్ పీ, 22.2 ఎన్ ఎం టార్కును ఉత్పత్తి చేస్తుంది. ముందు స్ప్రింగ్ లతో కూడిన టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక స్వింగ్ ఆర్మ్ టైప్ కాయిల్ స్ప్రింగ్ సెటప్ అమర్చారు. 300, 220 ఎంఎం డిస్కులు, డ్యూయల్ చానల్ ఏబీఎస్ ఇతర ప్రత్యేకతలు. 36 కిలోమీటర్ల మైలేజీ ఇచ్చే ఈ బైక్ ధర రూ.2.11 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.యెజ్డీ అడ్వెంచర్ బైకు పేరుకు తగిన సామర్థ్యంతో పనిచేస్తుంది. దీని ధర రూ.2.09 లక్షల



నుంచి రూ.2.19 లక్షల వరకూ ఉంది. దీనిలో 334 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 29.89 హెచ్ పీ, 29.84 ఎన్ ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. ఆరు స్పీడ్ టాన్స్ మిషన్, ముందు 41 ఎంఎం టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక సర్దుబాటు చేయగల మోనోషాక్ సెటప్.

### ధనత్రయోదశికి

## బంగారం కొంటున్నారా..?



ధనత్రయోదశి రోజున బంగారం, వెండి వస్తువులు కొనడం భారతీయుల సంప్రదాయం. ఇలా చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని, ఐశ్వర్యం పెరుగుతుందని భావిస్తారు. ఆయుర్వేద దేవుడు ధన్వంతరి, లక్ష్మీదేవి, కుభేరులను ఈ రోజునే పూజిస్తారు. దీపావళి ఉత్సవాలు ధనత్రయోదశి నుంచి ప్రారంభమై ఐదు రోజుల పాటు కొనసాగుతాయి. ముఖ్యంగా ధనత్రయోదశి రోజు బంగారం, వెండి వస్తువులను, భూమి తదితర స్థిరాస్తులను కొనుగోలు చేయడం మంచిదని నమ్మకం. ఈ ఏడాది అక్టోబర్ 29వ తేదీ ఉదయం 10.31 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 1.15 వరకూ కొనసాగుతుంది. కాబట్టి 29 తేదీనే ధనత్రయోదశిని జరుపుకొంటారు. ప్రదోష కాలంలో ధన్వంతరిని పూజించడంతో పాటు దీపాలను వెలిగిస్తారు. తమ శక్తి మేరకు దానధర్మాలు చేస్తారు. ధనత్రయోదశికి పూజలు చేయడంతో పాటు బంగారం, వెండి కొనుగోలుకు పంచాంగం ప్రకారం ముహూర్తాలున్నాయి. దీనికి 29వ తేదీ రాత్రి 6.57 నుంచి 8.21 వరకూ మంచి సమయం అని చెబుతున్నాయి.నోయిడాలో సాయంత్రం 6.31 నుంచి రాత్రి 8.12 వరకూ, అహ్మదా బాద్ లో 6.59 నుంచి 8.35 వరకూ, బెంగళూరులో 6.55 నుంచి 8.22 వరకూ, ముంబైలో 7.04 నుంచి 8.37 వరకూ, కోల్ కతాలో 5.57 నుంచి 7.33 వరకూ, చండీగఢ్ లో 6.29 నుంచి 8.13 వరకూ, గుర్గావ్ లో 6.32 నుంచి 8.14 వరకూ, హైదరాబాద్ లో 6.45 నుంచి 8.15 వరకు.

# ఆర్థిక భద్రతకు భరోసా 'పొదుపు'

- **ఆలోచనా ధోరణితోనే పొదుపు సాధ్యం**
- **పిల్లల ఖర్చులపై అదుపు...భవితకు భరోసా**
- **పొదుపు ప్రాముఖ్యతను గుర్తిస్తేనే ప్రయోజనం**
- **నేడు అంతర్జాతీయ పొదుపు దినోత్సవం**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): పొదుపు అంటేనే అనేక మంది వివిధ రకాల మార్గాలు చెబుతుంటారు. ఆర్థిక భద్రతకు భరోసా ఇచ్చే ఈ పొదుపు అనేక మంది జీవితాలకు మార్గం చూపుతుంది. ముఖ్యంగా మన దేశంలో డబ్బును పొదుపు చేయడం ప్రతి ఒక్కరికి అలవాటుగా మారింది. భవిష్యత్తు అవసరాల కోసం తమ సంపాదనలో వీలైనంత ఎక్కువ మొత్తం పొదుపు చేసుకోవడం అనాదిగా వస్తోంది. అందుకోసం కచ్చితమైన ప్రణాళికలు వేసుకుని, కొన్ని ఖర్చులను తగ్గించుకునేవారు. తల్లిదండ్రుల సంపాదనను బేరీజు వేసుకుంటూ పొదుపు చేసుకుంటే ఆ కుటుంబం భవిష్యత్‌కు ఎలాంటి ఆర్థిక కష్టాలు ఉండవనే చెప్పచ్చు. అయితే ఈ'పొదుపు మన దేశంలోనే కాదు ఇతర దేశాలు కూడా అవలబించడం నాటి నుంచే జరుగుతోంది.




**అక్టోబర్ 30న అంతర్జాతీయ పొదుపు దినోత్సవం...**

1924లో ఇటలీలోని మిలాన్ నగరంలో జరిగిన మొదటి అంతర్జాతీయ పొదుపు సమావేశంలో అక్టోబర్ 30ని ప్రపంచ పొదుపు దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా వున్న బ్యాంకులన్ని ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించాయి. ప్రస్తుతం ప్రపంచమంతా 'ఇంటర్నేషనల్ సేవింగ్స్ బ్యాంక్స్ ఇన్‌స్టిట్యూట్' కి చెందిన 940 సేవింగ్స్ బ్యాంక్స్ క్రియాశీలకంగా, నిర్మాణాత్మకంగా పని చేస్తున్నట్లు తెలుస్తోంది. పొదుపు అంటే కేవలం డబ్బు మాత్రమే కాకుండా విద్యుత్, నీటిని, ఆహారాన్ని, అనవసరంగా వృధా చేయకుండా పొదుపు చేసే ఉద్దేశంతో ఈ దినోత్సవం ప్రారంభించారు. ఆ తర్వాత తొలి ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని 1925లో నిర్వహించారు. అయితే అంతకు ముందే.. 1921లోనే స్పెయిన్, అమెరికా వంటి దేశాల్లో జాతీయ స్థాయిలో సేవింగ్స్ డేని నిర్వహించారు. చాలా దేశాలలో సేవింగ్స్ డేను నిర్వహించుకోవడం ఒక సంప్రదాయంగా మారింది.

**ఆలోచనా ధోరణి ఉంటేనే పొదుపు సాధ్యం...**

కుటుంబంలో అందరూ కష్టపడితేగానీ అవసరాలు తీరని స్థితి... నిత్యావసర సరుకుల ధరలు రోజురోజూకి పెరిగి, ఆకాశాన్ని తాకుతున్నాయి. కరెంట్ వాడుకోకపోయినా బిల్లు మాత్రం పేలిపోతుంది. మార్కెట్‌కి వెళితే వంద రూపాయలకు రెండు కూరగాయలు కూడా రావడంలేదు. ప్రతినెలా ఈఎంఐల కోసం అకౌంట్‌లో డబ్బులు ఉంచాలి. పిల్లల ఫీజులు, ఇంటి అద్దె కట్టాలి. వీటికి తోడు డ్వాక్రా లోనూ కట్టాలి. ప్రస్తుతం ఈ నెల గడిస్తే చాలు అనుకుంటున్నారు. ఈ క్రమంలో పొదుపు అనే మాటకు తావులేకుండా పోతుంది. అయినా జాగ్రత్తగా అనవసరమైన ఖర్చు ఎక్కడవుతుంది... ఏ విషయంలో పొదుపు చేస్తే ఖర్చు తగ్గించవచ్చు...అని పరిశీలన చేస్తే మాత్రం పొదుపు చేయడం ఎక్కడో ఒకచోట సాధ్యపడుతుంది. ఇటువంటి ఆలోచనా ధోరణి ఉన్నప్పుడే పొదుపు సాధ్యపడుతుంది. అప్పుడే వృద్ధాప్యంలోనూ ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తవు. దాన్ని పిల్లలకూ అర్థమయ్యే విధంగా చెప్పాలి. వారికీ పొదుపు చేయడం చిన్నప్పటి నుంచే అలవాటు చేసేనే భవిష్యత్ తరాలుబాగుపడతాయి.

**పొదుపు ప్రాముఖ్యతను గుర్తించాలే...**

మారుతున్న పరిస్థితులు, విజృంభిస్తోన్న మహమ్మారుల, దేశాల మధ్య భౌగోళిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వరల్డ్ సేవింగ్స్ డే ఆలోచన, ఉద్దేశాలను ప్రజలు గుర్తించాలి. ప్రజల ఆర్థిక వనరులు ఎల్లప్పుడూ సమృద్ధిగా ఉండవు. దీన్ని దృష్టిలో పెట్టుకొని డబ్బు ఆదా చేయడంతో పాటు పొదుపుపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పొదుపు విలువ చాటి చెప్పాల్సిన అవసరం ఉంది. డబ్బు ఆదా చేసే ప్రాముఖ్యతపై పాఠశాల స్థాయి నుంచే బోధించాలి. చిన్న వయస్సులోనే పిల్లలకు డబ్బు దాచడం గురించి నేర్పితే, ఆ అలవాటు పెద్దయ్యాక ఎంతగానో ఉపయోగపడుతుంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం సేవింగ్స్‌పై ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పవచ్చు.

**పొదుపుతో పిల్లల ఖర్చుల అదుపు...**

ఒకప్పుడు పిల్లలకు వంద రూపాయలు ఇస్తే మురిసిపోయేవాళ్లు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ఐదువందలు ఇచ్చినా వారి ముఖంలో సంతోషాన్ని చూడలేం. ఎందుకంటే వారికి సంపాదనపై అవగాహన లేకపోవడమే. తల్లిదండ్రుల కష్టం తెలియకుండా పిల్లల భవిష్యత్ గురించి ఆలోచన చేయడంతో పొదుపుపై పిల్లల ఆసక్తి చూపడం లేదు. తల్లిదండ్రుల సంపాదన వెనుక ఉన్న కష్టాన్ని తెలియనివ్వక పోవడం ఒక కారణంగా చెప్పచ్చు. చాలా మంది పేరెంట్స్ పిల్లలకు డబ్బులు ఇచ్చే సమయంలో అది ఎంత వరకు అవసరం...ఎలా ఖర్చు పెట్టాలి..అనే విషయాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉంది. డబ్బు పొదుపుపై చిన్నప్పటి నుంచే పిల్లలకు అవగాహన కల్పిస్తే వారికి భవిష్యత్‌కు భరోసా కల్పించిన వారం అవుతాం.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సూపర్ వైజర్ల పాత్ర కీలకం

## -కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ అక్టోబర్ 29(నినాదం న్యూస్ ):** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై నవంబర్ 6వ తేదీ నుండి ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో సూపర్వైజర్ల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సూపర్ వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి కోటయ్య నాయక్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో సర్వే ప్రక్రియ కొరకు 15 శాతం అదనంతో 1 వేయి 400 మంది ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని, సమర్థులైన సిబ్బందిని గుర్తించి నియమించాలని తెలిపారు. నియమించబడిన ఎన్యుమరేటర్లకు మండల స్థాయిలో శిక్షణ పూర్తి చేయాలని, ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, కుటుంబ వివరాలు సేకరించాలని తెలిపారు. నవంబర్ 3వ తేదీలోగా ప్రతి ఇంటి యజమానుల జాబితా తయారు చేసుకోవాలని, జిల్లాలో 1 వేయి 115 ఎన్యుమరేషన్ బ్లాక్ లుగా విభజించడం జరుగుతుందని, 2011 జనాభా గణనలో ఉపయోగించిన మ్యాపుల సహాయం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన, అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకొని అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టబడుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ బ్లాక్‌లను కేటాయించి ఒక బ్లాక్ క్రింద నిర్ణయించిన కుటుంబాల వివరాలు నమోదు చేయాలని, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన స్టిక్కర్లు, మార్గదర్శకాలు, ఇతర సామాగ్రి, ఇళ్ళ జాబితా వివరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లను సూపర్వైజర్ సందర్శించి వివరాలను పునఃపరిశీలించాలని తెలిపారు. నోడల్ అధికారుల నియామకంలో డాటా, కమ్యూనిటీ నిర్వహణ, జనగణనలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర అధికారులు, క్షేత్రస్థాయి బృందాలు సమన్వయంతో పని చేసి ఎన్యుమరేషన్‌లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని, సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ప్రతి మండల స్థాయి శిక్షకులు మండలంలో గరిష్టంగా 50 మంది ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్‌లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వేలో వివరాల సేకరణ అనంతరం ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని నిష్ణాతులైన డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత నమూనాలో వివరాలు నమోదు చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎన్యుమరేటర్లు చేసే సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని, ప్రతి అంశంపై ఎన్యుమరేటర్లకు పూర్తి శిక్షణ అందించాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే ప్రక్రియపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధుల నుండి విముక్తి

### -ప్రభుత్వ ఆయుర్వేద డాక్టర్ ప్రభాకర్

### -యాదవనగర్ యందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**సుల్తానాబాద్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాలతో పాటు ఆహారపు అలవాటు పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరవని ప్రభుత్వ ఆయుర్వేద డాక్టర్ ప్రభాకర్ స్పష్టం చేశారు.ధన్వంతరి జయంతి,ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని యాదవనగర్ పల్లె దవాఖానలో సుల్తానాబాద్ ప్ర భుత్వ ఆయుర్వేద హాస్పిటల్ ఆద్వర్యం లో ఉచి త వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయుర్వేద వైద్యులు మాట్లాడుతూ వ్యక్తిగత ప రిశు భ్రత,పరిసరాల పరి శుభ్రత పాటిస్తూ సరియై న ఆహార అలవాట్లు పాటించినట్లయితే అన్ని ర కాల వ్యాధుల నుండి విముక్తిని పొందవచ్చునని అన్నారు.సనాతన ఆయుర్వేదం యందు ఆహార నియమాలువ్యాధులకు సంబంధించిన చిట్కాలు ,వైద్యవిషయాలు చికిత్సా సూత్రాలు వివరించ బడ్డాయి అని చెప్పారు.ప్రజలు ఆయుర్వేద వైద్యా న్ని ఆశ్రయించినట్లయితే ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెదవాఖాన వైద్యులు డా.సిం దుజ, ఆయుర్వేద ఫార్మసిస్టు సుధాకర్, లక్ష్మణ్, ఏస్. ఎన్. ఓ లచ్చయ్య ,జిల్లా ఆయుష్ ప్రోగ్రాం అ ధికారి విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన పంచాయతి కార్యదర్శులు




**సుల్తానాబాద్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా పెండింగ్‌లో ఉన్న త మ సమస్యలనుపరిష్కారించాలని డిమాండ్ చే స్తూ తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రా ష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం సుల్తానాబాద్ మండలం కార్యదర్శుల ఆధ్వర్యంలో మం డల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ది వ్యదర్శన్ రావుకు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా ఔట్ సో ర్సింగ్ విధానం రద్దుపరుస్తూ, కార్యదర్శులుగా 4 సంవత్సరాల కాల పూర్తిచేసుకుని క్రమబద్ధీకరణ పొందిన వారికి సర్వీసు కాలంలో పరిగణిస్తూ జీ వో జారీ చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బి ల్లులు, నిధులు వెంటనే విడుదల చేయాలని తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు కంకణాల రాజేష్, వి నోద్, సాగర్, రవీందర్ రెడ్డి, రణధీర్, రమేష్, మంగ రెడ్డి, సౌమ్య,రాధ,మౌనిక పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలి



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 29( నినాదం న్యూస్):** కుటుంబ సర్వేను పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కుటుంబాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక, విద్య, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించేందుకు ఎన్యుమరేటర్లకు పరికరాలు, రూట్ మ్యాప్ అందజేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కుటుంబాల ఆర్థిక,సామాజిక, విద్యా స్థితిగతుల వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు.

## నేత్రదానంతో మరొకరికి లోకాన్ని చూసే అవకాశం



**8 ఇంక్లైన్ కాలనీ,అక్టోబర్ 29( నినాదం న్యూస్)** వ్యక్తులు మరణించినా వారి నేత్రాలు దానం చేయడం వల్ల మరొకరికి లోకాన్ని చూసే అవకాశం కల్పించినట్లవుతుందని సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అన్నారు. ఓదెలకు ఎలక్ట్రీషియన్ మెరుగు శంకర్ ఇటీవల మృతిచెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మేర్గు భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. నేత్రదాత చిత్ర పటానికి నివాళులు అర్పించారు. నేత్ర, అవయవ, దేహదానంపై వారు అవగాహన కల్పించారు. అపోహాలు వీడి, నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు, మండల కార్యదర్శి క్యాతం మల్లేశం, సారంగం,రా%శీ%నారాయణ.మల్లేశం,పాపయ్య, నేత్రదాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం



**సుల్తానాబాద్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** రైతు కళ్ళల్లో ఆనందం చూడ డమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట వి జయ రమణా రావు స్పష్టం చేశారు. మంగళవా రం సుల్తానాబాద్ మండలం సుద్దాల,రేగడి మద్ది కుంట,అల్లిపూర్,రాముని పల్లి,కనుకుల,మంచిరా మి,తొగర్రాయి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ల క్ష్యమన్నారు. రైతుల భాగస్వామ్యం,వారి ఆశీస్సు లతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని చెప్పా రు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు వరి నాట్లు వేసింది మొదలుకొని పంటలకుసాగునీరు అందిం చడం, వడ్లు అమ్మే వరకు తాను వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు చెప్పారు. ఏకకాలంలో ప్రస్తుత సీజన్లో రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పునబోనస్ అందజేస్తున్నట్లు చె ప్పారు.ఒక రైతుకు పరిమితి లేకుండా ప్రతి క్విం టాలుకు బోనస్ చెల్లించడం జరుగుతుందని స్ప ష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహల కు తావు లేదన్నారు. ఏనాడు రైతుల సంక్షేమం పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందని, ఇలాంటి నాయకు ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన రైతుల కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు,సాయిరీ మహేందర్,మాజీసర్పంచ్ అనంతరెడ్డి, తోపాటు సీఈవో సతీష్ పాలక మం డలిసభ్యులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేద విద్యార్థులపై చిన్నచూపు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పాలనలో పేద విద్యార్థులపై చిన్నచూపు చూస్తుందని, ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైతే పూర్తి వివరాలు తెలుసుకోకుండా మాట్లాడిన తీరే ఇందుకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఆయన జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గురుకుల పాఠశాల ఆవరణలో రెండు మూడు రోజుల క్రిందటే పరిశుభ్రత కోసం గడ్డి మందు కొట్టించారని, అయితే విద్యార్థులకు పనిష్మెంట్ పేరుతో గడ్డి తొలగించే పని అప్పగించడంతో అస్వస్థతకు గురైనట్లు తమకు పూర్తి సమాచారం అందిందన్నారు. అయితే విద్యార్థులు అస్వస్థతకు గురైతే పరామర్శించిన మంథని ఎమ్మెల్యే శితాకాలం కావడంతో చలి ప్రభావంతో విద్యార్థులు అస్వస్థతగా గురయ్యారని, అస్తమా కారణమనే రీతిలో మాట్లాడారని, మంత్రిగా ఆయన మాట్లాడిన తీరు అవివేకానికి నిదర్శనమని అన్నారు. చలికాలంలో ఒక్కరో ఇద్దరో విద్యార్థులకు అస్తమా ఉంటే అస్వస్థతకు గురవుతారే కానీ పదుల సంఖ్యలో ఒకేసారి అస్వస్తతకు ఎలా గురవుతారనే విషయాన్ని ఆలోచన చేయకుండా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని గురుకులాల పనితీరు అధ్వాన్నంగా మారిపోయిందని, అక్కడక్కడా ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయని వాపోయారు. గురుకుల పాఠశాలల చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అర్థం అవుతున్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను పనిష్మెంట్ పేరుతో ఇబ్బందికి గురి చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో విద్యార్థుల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కూరగాయల మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు పెట్టాలి



**బెల్లంపల్లి అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని నూతన కూరగాయల మార్కెట్ కు మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు పెట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు నూతన కూరగాయల మార్కెట్ భవనానికి కాకా వెంకటస్వామి పేరు పెట్టాలని మున్సిపల్ కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు.1985నుండి కూరగాయల విక్రయ కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేసి కాంటా ఏరియాలో సింగరేణి అధికారులతో చర్చించి మార్కెట్ ఏర్పాటుకు కృషి చేశారన్నారు.కేంద్ర మంత్రిగా,భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన మహనీయులు గడ్డం వెంకట స్వామి పేరు పెట్టడం సరికాదని,ఎందుకంటే ఈ కూరగాయల మార్కెట్ భవనానికి ఆయనకు ఎలాంటి సంబంధం లేదని,స్థానికుడైన ఉద్యమ నేత,4సార్లు ఎమ్మెల్యేగా చేసి నిజాయితీకి నిదర్శనమై అక్రమార్చనకు తావులేకుండా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పోరాట కెరటం అయిన అమరజీవి గుండా మల్లేష్ పేరు పెట్టడమే సరైన నిర్ణయం అని డిమాండ్ చేశారు.బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని సిపిఐ పార్టీ ఖండిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతు గతంలోనే ఈ విషయమై జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,ఆర్డిఓ,మున్సిపల్ కమిషనర్,తహసిల్దార్,చైర్ పర్సన్ లకు వినతి పత్రాలు ఇచ్చామని అన్నారు.కూరగాయల మార్కెట్ గుండా మల్లేష్ పోరాటాలతోనే ఏర్పడిందని అందుకే మార్కెట్ సముదాయానికి గుండా మల్లేష్ పేరు పెట్టడం సమంజసమని,ఈ విషయమై స్థానిక కౌన్సిలర్లు మద్దతు ఇవ్వాలని కోరారు.కూరగాయల మార్కెట్ కు ఆయన పేరు పెట్టని ఎడల ధర్నాలు,రాస్తారోకోలు చేస్తామన్నారు.

## పీజి సీట్లకై నవంబర్ 1లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి




**బెల్లంపల్లి అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభమయ్యే కాకతీయ యూనివర్సిటీ పీజి రెగ్యులర్ కోర్సులలో అడ్మిషన్ కోసం చివరి విడతలో భాగంగా నవంబర్ 1లోగా ఆన్ లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం సిపిగెట్2024ఉత్తీర్ణులైన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్,పీజి ఇంచార్జి మేడ తిరుపతి లు తెలిపారు.ఎంఎ పొలిటికల్ సైన్స్ తో పాటు ఎంఎ ఇంగ్లీష్,ఎం కామ్ కోర్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.2024-25 విద్యా సంవత్సరానికి గాను సిపి గెట్ పిజి ఎంట్రన్స్ పరీక్షను రాసిన విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.వారు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని,మొదటి,రెండవ విడతల పీజి అడ్మిషన్లలో ఇతర పీజి కళాశాలల్లో చేరిన విద్యార్థులు సైతం చివరి విడతలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడానికి వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చని తెలిపారు.ఇందుకు గాను నవంబర్ 1లోపు రిజిస్ట్రేషన్ చేసుకొని,నవంబర్ 1నుండి 4లోపు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని సూచించారు.నవంబర్ 8న చివరి విడత పీజీ సీట్ల కేటాయింపు ఉంటుందని,సీట్లు పొందిన వారు12లోపు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 9959269975,9948075400, 9959539369, 7780 418194 సెల్ నెంబర్ లలో సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా ఆడెపు శంకర్



**పెద్దపల్లి, అక్టోబర్ 29(నినాదం న్యూస్):** తెలంగాణ చేనేత ఐక్య వేదిక పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా పద్మశాలి సేవా సంఘం రామగుండం కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసారు. గత కొన్నేళ్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జ్యోతిబా పూలే జాతీయ అవార్డు, నల్లవస్త్రం అవార్డు, బుష లక్ష్మయ్య స్మారక అవార్డులు పొంది, మార్కండేయ కాలని చౌరస్తా లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని నెలకొల్పి, కులాభాందవుల కోసం ఉచిత ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసి నిరుపేద పద్మశాలీల సంక్షేమం కోసం పాటు పడుతున్న తన సేవలను గుర్తించి నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ తో పాటు జిల్లా పద్మశాలి సంఘం, రామగుండం కార్పొరేషన్ పద్మశాలి సంఘం నాయకులకు అడేపు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తల్లి కూతురు మృతి



**మంథని అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాంనగర్ లో గడ్డం కనకయ్య ఇంట్లో సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తల్లి కూతురు కాలిపోయి మృతి చెందారు.కనకయ్య తన భార్య,అత్తతో కలిసి ఒక ఇల్లు అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. వీరితో పాటు ఇంట్లో మూగజీవాలైన పెంపుడు కుక్క చనిపోయింది. గడ్డం కొమురమ్మ (45),కల్వల పోచమ్మ (65)అనే ఇద్దరు తల్లి కూతుళ్ళు అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇళ్ళంతా మంటలు వ్యాపించి మృతి చెందినట్లు స్థానికులు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఇంట్లోని కూలరు, విద్యుత్ వైర్లు, కాలిపోయాయని గోదావరిఖని ఏసిపి రమేష్ ,మంథని సీఐ రాజ్ కుమార్ గౌడ్ ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన



**బెల్లంపల్లి అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై మంగళవారం ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భారత దేశంలోని 28రాష్ట్రాలు,8 కేంద్రపాలిత ప్రాంతాలను కలిగి ఉందని,అయినప్పటికీ ప్రతి రాష్ట్రంలో స్వంత భాష,వివిధ మతాలను అనుసరిస్తారని వివరించారు.రకరకాల ఆహారపు అలవాట్లు,వివిధ రకాల దుస్తులను ధరించడం,నృత్య రూపాలు,కళారూపాలు ఉన్నప్పటికీ భారతదేశంలో ఉన్న భారతీయులందరు ఒకరికొకరు సంస్కృతులు, సాంప్రదాయాలను గౌరవిస్తు జీవనం సాగిస్తారన్నారు.

## పథకాలు సాధించిన కస్తూర్బ బాలికలు



**ఆసిఫాబాద్ అక్టోబర్ 29(నినాదం న్యూస్ ):** అసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ 14 విభాగంలోని క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కబడ్డీ, ఖో ఖో , లాంగ్ జంప్, వ్యక్తిగత ఛాంపియన్షిప్,600 మీటర్ల పరుగు పందెంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న కే వైష్ణవి ప్రథమ స్థానంలో నిలిచింది. 100, 200 మీటర్ల పరుగు పందెంలో శ్రావ్య ప్రథమ స్థానంలో నిలిచింది. ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో పాఠశాల విద్యార్థులు నిలిచారు. క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఆర్ సి ఓ గోపి చంద్, పాఠశాల ప్రిన్సిపాల్ రత్నబాయి, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

# మద్యం మత్తులో ప్రజా ప్రతినిధి వీరంగం.?

- కులం పేరుతో దూషించాడని ఇరు వర్గాల మధ్య ఘర్షణ.?
- జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ.?
- పార్టీల పరువు తీస్తున్న కొందరు ప్రజాప్రతినిధులు.?



**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం న్యూస్) :** మద్యం మత్తులో ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ప్రజాప్రతినిధి సోమవారం రాత్రి వీరంగం సృష్టించినట్లు జమ్మికుంట లో జోరుగా ప్రచారం జరుగుతుంది. పట్టణానికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి సోమవారం రాత్రి మద్యం సేవించి అతని సన్నిహితుడైన మరో ప్రజా ప్రతినిధి ఇంటికి వచ్చి ఆ ప్రతినిధి ఇంట్లో లేకపోవడంతో వారి ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యంతో కులం పేరుతో దూషించ గా అప్పుడే అటువైపుగా వెళ్తున్న అదే కులానికి చెందిన వ్యక్తులు ఆ ప్రజాప్రతినిధిని నిలదీసినట్లు సమాచారం. నీకు మా ఏరియా ప్రతినిధి స్నేహితుడైతే అతనితో మాట్లాడుకోవాలి తప్ప మా కులాన్ని దూషించడం ఎంతవరకు సబబు అని ప్రజాప్రతినిధిని ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య గొడవ చిలికి చిలికి గాలి వానల తయారైందని ఒక సందర్భంలో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడి కొట్టుకున్నట్లు ఆ కాలనీ ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయాన్ని ఎవరో 100 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చి ఇరువర్గాలను చెదరగొట్టి పోలీస్ స్టేషన్కు రమ్మని తెలిపినట్లు సమాచారం. రాత్రి జరిగిన ఈ ఈ ఘటనను ప్రజలు చీదరించు కుంటున్నారు ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రజాప్రతినిధులు ఇలా దిగజారి ప్రవర్తించడం సిగ్గుచేటని అంటున్నారు. బయట మాత్రం వేరువేరు పార్టీల ప్రజాప్రతినిధులుగా కొనసాగుతూ రాత్రి అయితే మాత్రం అందరూ ఒకే చోట చేరి దావతులు చేసుకుంటున్నట్లు ఇప్పటికే పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఈ విషయంపై పట్టణ సిఐని వివరణ కోరగా బుధవారం విచారణ జరిపి వివరాలు అందజేస్తానని తెలిపారు.

# క్రీడలతో బంగారు భవిష్యత్

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు
- చదువుతోపాటు క్రీడలు అవసరం
- క్రీడలపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తిగా ఉన్నారు



**సుల్తానాబాద్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** క్రీడలతో బంగారి భవిష్యత్తు ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యేచింతకుంట విజయరమణారావు విద్యా ర్థులకు సూచించారు. మంగళవారం సుల్తానాబా ద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే విద్యాలయంలో నిర్వహిస్తున్న ఉ మ్మడి కరీంనగర్జిల్లా స్థాయిఎంజెపి విద్యాలయాల టోర్నమెంట్స్,సెలక్షన్స్ గెలుపొందిన జట్లకు స్థానిక నాయకులతో,ఉపాధ్యాయులతో కలిసి బహుమ తులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, దేహదారుధ్యానికి, మానసిక ఉల్లాసా నికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నా రు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. ఇందులో భా గంగానే సీఎం కప్ 2024 నిర్వహించడం జరుగు తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో, ఒలంపిక్స్ క్రీడల్లో తెలంగాణ సత్తా చాటి చెప్పాలన్నది సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో క్రీ డాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎ మ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద పల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, చి లుక సతీష్, జానీ, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎం పీటీసీ లు పాఠశాల యాజమాన్యం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే పక్కా నిర్వహణకు సన్నద్ధం కావాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

- ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలి
- కుటుంబాల సామాజిక,ఆర్థిక, విద్యా స్థాయి వివరాల నిర్ధారణ
- ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించిన కలెక్టర్



**సుల్తానాబాద్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** కుటుంబాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టేందుకు సన్నద్ధం కావా లని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక, విద్య, సామా జిక స్థితిగతులను తెలుసుకు నేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంద ని, దీనికి తగిన విధంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచిం చారు.ప్రతి 150 కుటుంబాలను సర్వే చే సేందుకు ఒక ఎన్యుమరేటర్ ను ఎంపిక చేయాల ని, ఎన్యుమరేటర్లకు అవసరమైన శిక్షణ కార్యక్ర మాలు అందజేయాలని, ఇంటింటి సర్వే నిర్వహిం చేందుకు వారికి అవసరమైన పరికరాలు రూట్ మ్యాప్ మొదలగు సహాయసహకారాలు అందజే యాలని,ప్రభుత్వంనిర్దేశించిన మేరకు కుటుంబా ల ఆర్థిక సామాజిక విద్యా స్థితిగతుల వివరాల ను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, తాహ సిల్దార్ మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజాధిరాజ.. రాజ మార్తాండ...

**కమిషనర్‌కు పూర్ణకుంభాలు, పుష్పగుచ్ఛాలు.. 'భజన'లతో స్వాగతాలు**
**ప్రణమిల్లిన ప్రముఖులు... ఆశ్చర్యపోతున్న ప్రజలు**







**మంచిర్యాల ప్రతినిధి, (నినాదం):** ఓ మున్సిపాలిటీలో విధులు నిర్వహించడానికి బదిలీపై వచ్చిన అధికారి ఆయన. ఏడాదికో, రెండేళ్లకో ఇలాంటి బదిలీలు సాధారణమే.. అధికారులు వచ్చి వెళ్లడమూ సాధారణమే. మామూలుగా ఓ అధికారి విధుల్లో చేరడానికి వస్తే తోటి ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు ఆహ్వానం పలకడం, పుష్పగుచ్ఛం ఇవ్వడం, ఇంకాస్త ఆత్మీయంగా ఉంటే శాలువాలతో సన్మానించడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంటుంది. కానీ రెండు రోజులుగా మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో కొంతమంది స్థానిక ప్రముఖులు ఓ కొత్త ఒరవడి సృష్టించారు. కమిషనర్‌గా బదిలీపై వచ్చిన అధికారికి స్వాగతం పలుకుతూనే ఉన్నారు. అత్యుత్సాహం కల ఒకరిద్దరు ప్రముఖులైతే ఏకంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి అయ్యగారిని పిలిపించి మంత్రాలు కూడా చదివించారు.ఇక కమిషనర్‌ను ఆశీర్వదించి దీవించాల్సిన అయ్యవారే ప్రణమిల్లిపోయారు. ఒకానొక దశలో వీరంతా కమిషనర్ ను కుర్చీ వరకు (రాజుగారిని) నెత్తిమీద ఎత్తుకుపోయి కూర్చోబెట్టినంత పని చేశారు. మరి క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఏమి ఉందోనని రెండు రోజులుగా సోషల్ మీడియాలో ఈ వీడియోలు చూస్తున్న పలువురు నవ్వుకోవడం కనిపించింది. చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు సీనియర్ నాయకులంతా ఓసారి.., కాంగ్రెస్ నాయకులంతా ఓసారి..., సిబ్బందంతా ఒకసారి..., ఇంకో పార్టీ నాయకులు ఓసారి... వేరుపడ్డ కౌన్సిలర్లు మరోసారి... ఇలా రెండు రోజులుగా స్వాగతాలు, భజనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ వీడియోలపై ఈ స్వాగతాలపై స్థానికంగా ప్రజల్లో జోరుగా చర్చ నడుస్తున్నది. కొంతమంది 'బిల్లుల కోసం తపన' అని అంటుండగా, మరి కొంతమంది 'పబ్లిసిటీ' కోసం తహతహ' అంటూ నవ్వుకుంటున్నారు. ఇక ఇటీవల కాలంలో ఇక్కడ ఏర్పడ్డ రాజకీయ మార్పులు,చేరికల నేపథ్యంలో కూడా ఈ సన్మానం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏదేమైనా క్యాతనపల్లి ప్రముఖులు కమిషనర్ స్వాగతం విషయంలో ఇలా ప్రత్యేకత సృష్టించారనే చెప్పాలి. ఇక అసలు విషయం ఏంటంటే.., క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ గా గద్దె రాజు బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనర్ గా ఉన్న ఆయన ప్రస్తుతం క్యాతనపల్లికి వచ్చారు.రామగుండం కంటే ముందు ఆయన మందమర్రి కమిషనర్ గా పనిచేశారు. పాలకవర్గంతోపాటు అందరితో బాగానే ఉంటాడన్న పేరు మాత్రం రామగుండం ,మందమర్రిలలో ఉంది.

**నినాదం సినిమా**

# శ్రీముఖి అందం ముందు..



## వైరల్ అవుతున్న శ్రీముఖి ఫొటోలు


స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది. మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది.ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది.ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి.



బుల్లితెరపై స్టార్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఓవైపు టీవీల్లో వరుసగా రియాల్టీ షోస్ చేస్తూనే.. మరోవైపు సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తుంది. స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది.స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.

# డిసెంబరు 20న 'శారీ'

## భారీగా ప్లాన్ చేసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ



ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న 'శారీ' చిత్రం డిసెంబరు 20న థియేటర్‌లో విడుదలకానుంది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా రిలీజ్ డేట్ వెల్లడించారు. ఇందులో యువనటి ఆరాధ్య దేవి హీరోయిన్‌గా నటించగా, సత్య యాదు హీరో. పలు వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీగా రూపొందించారు. తమిళం, తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందిన ఈ చిత్రానికి గిరి కృష్ణ కమల్ దర్శకుడు. ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమైంది. అతి ప్రేమ భయంకరంగా ఉంటుందనేది ఈ సినిమా మూల కథ. సోషల్ మీడియాలో జరిగే కొన్ని ఊహించని విషయాల వల్ల సమాజంతో పాటు వ్యక్తిగత జీవితంలో జరిగే మార్పులు ఇందులో ప్రధానంగా ప్రస్తావించారు. ఇందులో భయపెట్టే ప్రేమికుడి పాత్రలో సత్య యాదు నటించారు. %కాగా.. ఈ చిత్రంలో నటించిన ఆరాధ్య దేవి కేరళకు చెందిన వర్ధమాన నటి. గతంలో శ్రీలక్ష్మి అనే పేరుతో పరిశ్రమకు పరిచయమైంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎవరో తనకు ఫార్వార్డ్ చేసిన ఆరాధ్య రీల్స్ చూసి ఈమెను కనిపెట్టి కొత్త పేరు పెట్టి మరీ ఈ 'శారీ' చిత్రంలో హీరోయిన్‌గా రాంగోపాల్ వర్మ ఎంపిక చేయడం గమనార్హం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పోస్టర్లు ప్రేక్షకులను అమితంగా ఆకర్షించిన విషయం తెల్సిందే.


## సంక్రాంతి పోటీ నుంచి తండేల్ ఔట్



'కస్టడీ' సినిమా తర్వాత అక్కినేని నాగ చైతన్య నటిస్తోన్న కొత్త చిత్రం తండేల్. మెచ్చుటగా మూడోసారి దర్శకుడ చందూ మొండేటితో జత కట్టిన ఆయన ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సాయి పల్లవి రెండోసారి చైతూతో చేస్తుండగా దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాని పాన్ ఇండియా ప్రాజెక్ట్ రిలీజ్ చేయడానికి గీత ఆర్ట్స్ ప్లాన్ చేసింది. అయితే ఈ సినిమా విడుదల విషయంలో అనేక వార్తలు వినిపిస్తున్న సమయంలో ఈ చిత్ర దర్శకుడు ఓ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో తంగేల్ రిలీజ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనవరికి తండేల్ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంటుందని, మరో 10 రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని అన్నారు. ఈ డిసెంబర్ 25కి సినిమా రిలీజ్‌కు రెడీ కాదని స్పష్టం చేశారు. అయితే ఒకవేళ రామ్ చరణ్ సినిమా గేమ్ చేంజర్ విడుదల ఉందని ఉందని అల్లు అరవింద్, వెంకీ మామ సినిమా వస్తుందని చైతన్య ఆలోచిస్తే సంక్రాంతికి కూడా తండేల్ మూవీ రిలీజ్ ఉండదని అన్నారు. ఇప్పటికే సంక్రాంతి పోటీలో నుంచి చిరంజీవి 'విశ్వంభరస తప్పుకోవడంతో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్ విడుదలకు రెడీ అవుతుండగా, బాలయ్య, బాబీ సినిమా, మరోవైపు వెంకీ, అనిల్ రావిపూడి సినిమాలు బరిలో ఉన్నాయి.

## సిగ్గుపడే సూర్య కంగువా చేశాడు

**నటుడు, సూర్య తండ్రి శివకుమార్**



తన కుమారుడు, హీరో సూర్య సినీ కెరీర్‌లోనే ది బెస్ట్ సినిమాగా 'కంగువా' ఉంటుందని 'కోలీవుడ్ మార్కండేయగా' గుర్తింపు పొందిన సీనియర్ నటుడు, సూర్య తండ్రి శివకుమార్ కితాబిచ్చారు. సిరుత్తై శివ దర్శకత్వంలో సూర్య – దిశా పటానీ జంటగా నటించిన చిత్రం 'కంగువా' తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ సహా పదికిపైగా భాషల్లో తెరకెక్కింది. స్టూడియో గ్రీన్ పతాకంపై బడా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మించారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడు. నవంబరు 14వ తేదీ ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకకు చిత్ర బృందంతో పాటు శివకుమార్, కేఎస్ రవికుమార్, ఏఎల్ విజయ్, ఆర్జే బాలాజీ, కార్తీక్ సుబ్బరాజ్, శక్తివేల్, ధనుంజయన్, హీరో కార్తీ, ప్రముఖ హాస్య నటుడు యోగిబాబు, నటులు నట్టికుమార్, బోస్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. 'నలుగురు మధ్య మాట్లాడేందుకు ఎంతో సిగ్గు, బెరుకుతో వణికిపోయే మా కుట్టిపయ్య (చిన్నోడు) ఇపుడు 'కంగువా' చిత్రంలో నటించాడు. కెరీర్ ఆరంభానికి ముందుకు కుటుంబ పోషణ కోసం అనేక పనులు చేశారు. అనేక మంది అనేక మాటలు అన్నారు. వాటినన్నింటినీ దిగమింగి, అంకితభావంతో ఈ స్థాయికి చేరుకున్నాడు. రెండు దశాబ్దాల సూర్య సినీ కెరీర్‌లో 'కంగువా' ది బెస్ట్ మూవీగా ఉంటుంది' అన్నారు. హీరో కార్తీ మాట్లాడుతూ.. 'అభిమానులను సంతృప్తి పరిచేందుకు అన్న సూర్య చాలా శ్రమిస్తారు. ఆయన ఈ స్థాయికి చేరుకోవడం కారణం ఆయన అంకితభావమే అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741